హైదరాబాద్ వార్త






# విజిటింగ్ వేళల్లో " మీటింగ్స్"

**-జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సందర్శకులను కలవని ఆఫీసర్లు**
**-మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం వరకు సమావేశాలు**
**-ఉద్దేశపూర్వకంగానే నిర్వహిస్తున్నారన్న విమర్శలు**

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీలో ఆఫీసర్లు సామాన్య సందర్శకులను కలుస్తున్నారా, వారు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి వారి మొర ఆలకిస్తున్నారా అన్న ప్రశ్నకు లేదనే సమాధానం వస్తుంది. సందర్శన వేళల్లో సమీక్షలు, ఇతర స మావేశాలు నిర్వహిస్తుండటం సందర్శకులను కలవకపోవటంతో వారు నిరాశతో వెనుదిరుగు తున్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన అందుబాటు లోకి వచ్చిందని అధికార పార్టీ గొప్పగా ప్రకట నలు చేస్తున్నా, జీహెచ్ఎంసీలో పరిపాలన మాత్రం గత సర్కారు మాదిరిగానే ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతిరోజు ప్రభుత్వ కార్యాలయాల్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు విజిటింగ్ వేళలుగా అధికారికంగా ప్రకటించినా, జీహెచ్ఎంసీలోని జోనల్, సర్కిల్ కార్యాలయాల్లో సందర్శన వేళలు ఏమాత్రం అమలు కావటం లేదంటూ సందర్శకులు వాపోతున్నారు. జీహెచ్ఎంసీకి ఫిర్యాదులు, వినతులు, ఆర్జీలను సమర్పించేందుకు వివిధ ప్రాంతాల్లో రోజు 800 నుంచి వెయ్యి మంది వరకు ప్రధాన కార్యాలయం, జోనల్, సర్కిల్ కార్యాల యాలకు వస్తుంటారు. వీరిలో ఎక్కువ మంది హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్, పరిపాలన, లీగల్, క్వాలిటీ కంట్రోల్, ఫైనాన్స్, బయోడైవర్సిటీ, స్పోర్ట్స్, స్థల సేకరణ, ఎంటమాలజీ, వెటర్నరీ తదితర విభాగాలకు వస్తుంటారు. మరి కొందరు అధికారులైతే ప్రధాన కార్యాలయం సిబ్బందిని కూడా కలిసేందుకు అంగీకరించటం లేదని తెలిసింది. ఇంకొందరైతే తమను కలవా లంటే ముందుగా అపాయింట్మెంట్ తీసుకో ల్సిందేనని తేల్చి చెబుతున్నారు.

**పనేదైనా నెలల తరబడి తిరగాల్సిందే..**

ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతులు, అక్యుపెన్సీ సర్టిఫికెట్లు, ట్యాక్స్ ఖాతాల్లో మార్పులు, మ్యుటేషన్లతో పాటు ఇంజినీరింగ్ విభాగానికి సందర్శకులు వస్తుంటారు. ముఖ్యంగా అక్రమ నిర్మాణాలు, వీధి దీపాలు వంటి ఫిర్యాదులతో వస్తున్న సందర్శకులకు అధికారులు ఏమాత్రం అందుబాటులో ఉండటం లేదని సందర్శకులు వాపోతున్నారు. ఫలితంగా బర్త్, డెత్ సర్టిఫికెట్లు, వాటిల్లో సవరణల కోసం నెలల తరబడి బల్దియా ఆఫీసుల చుట్టూ చక్కర్లు కొట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులతో వచ్చే సందర్శకుల్లో ఎక్కువ మంది వయోవృద్ధులే ఉంటున్నారు. పౌర సేవల నిర్వహణకు సంబంధించి తలెత్తుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించాల్సిన సర్కిల్, జోనల్ స్థాయి అధి కారులు నిర్లక్షాన్ని, అవినీతిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చేం దుకు పటాన్చెరు, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, రాజేంద్రన గర్ తదితర ప్రాంతాల నుంచి వస్తున్న సందర్శ కులకు ఆఫీసర్లు అందుబాటులో ఉండటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.





గణతంత్ర దినోత్సవం సందర్భంగా అసెంబ్లీ, అంబేద్కర్ సచివాలయం భవనాలు త్రివర్ణ రంగుల విద్యుత్ దీపాలతో ప్రకాశిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

**-న్యూ ఎడ్యుకేషన్ పాలసీని రాష్ట్రంలో అమలు చేయాలి**
**-కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**
**-ప్రభుత్వ పాఠశాలలో టాయ్‌లెట్ క్లీనింగ్ మిషిన్ పంపిణీ**



బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.

**బేగంపేట జనవరి 25.ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల కొరత కొన్ని పాఠశాలల్లో ఉందని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మహంకాళీ జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మర్రి శశిధరరెడ్డి, కార్పోరేటర్ సరళ, బేగంపేట కంటెస్టెడ్ కార్పోరేటర్ రాజ్యలక్ష్మి ఆనంద్ తదితరులతో కల్సి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో టాయ్‌లెట్ల క్లీనింగ్ కోసం టాయ్‌లెట్ క్లీనింగ్ మిషిన్‌ను అందజేసారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మరింత మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలను తెలియజేసారు. రాజ్యాంగాన్ని రూపొందించుకొని 75సంవత్సరాలు పూర్తవుతున్నాయన్నారు. విద్యా వ్యవస్థలో అనేక రకాల మార్పులు తెచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. నూతన విద్యా విధానం ప్రవేశపెట్టాక అందరూ స్వాగతం పలికారని చెప్పారు. రానున్న రోజుల్లో ఈ విద్యావిధానం అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోజు రోజుకు అమ్మ భాష మాతృభాషకు ఆదరణ పెరుగుతుందన్నారు. హైస్కూలు స్థాయిలో విద్యార్థులకు నచ్చిన స్కిల్స్ నేర్పాలని ఎడ్యుకేషన్ పాలసీలో నిర్ణయించామన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు , హాస్టళ్లలో టాయ్‌లెట్ క్లీనింగ్ మిషిన్లు ఇస్తున్నామన్నారు. చిన్న చిన్న తరగతుల విద్యార్థులకు మరుగుదొడ్డి ఉపయోగంపై పెద్దగా అవగాహన ఉండదన్నారు. ఈ మిషిన్లతో వెంటనే మరుగుదొడ్డిని శుభ్రం చెయ్యవచ్చన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు బడ్జెట్ పెంచే విషయపై కూడా స్థానిక ఎంపీగా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. న్యాయస్థానాల్లో కూడా న్యాయవాదులు తెలుగు లోనే వాదించాలని, న్యాయమూర్తులు కూడా జడ్జిమెంట్లు తెలుగులోనే ఇవ్వాలన్నారు. న్యూ ఎడ్యుకేషన్ పాలసీ తెలంగాణాలో కూడా అమలు చేయాలని అన్నారు. ఈ పాలసీ వల్ల విద్యార్థులు వారి మాతృభాషలోనే మెడిసిన్, ఇంజనీరింగ్‌లు కూడా చెయ్య వచ్చన్నారు. హైస్కూలు స్థాయి నుంచే వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నెమలి ఆనంద్. విజయ్‌కుమార్ , మైసూరు మధు, శ్రావణ్ కుమార్, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దు

**-మంత్రి పొన్నం ప్రభాకర్**



అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌రెడ్డి: చిత్రంలో కెఎల్ఆర్, తీగల అనితారెడ్డి, సామిడి గోపాల్‌రెడ్డి, ముద్దా పవన్ తదితరులు

**సరూర్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** ప్రజా పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీలో శనివారం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డితో కలిసి మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు తదితర పథకాలను అందిస్తుందని వెల్లడించారు. రేషన్‌కార్డుల పంపిణీని 26వ తేదీ నుండి ప్రారంభిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం పేదలకు రూ.500లకే వంట గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించిందని ఆయన వివరించారు. ఉచిత బస్సుకు సంబంధించి పథకాన్ని ఇప్పటి వరకు 135 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారనీ దీని వల్ల ప్రభుత్వం 400 కోట్లు భరించిందని ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం 55 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని పొన్నం వెల్లడించారు. ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎంత మాత్రం నమ్మవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో బడంగ్‌పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి. పలువురు కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎలక్ట్రికల్ బైక్ షోరూంలో భారీ అగ్నిప్రమాదం

**-45 ఎలక్ట్రికల్ వాహనాలు దగ్ధం**



**అత్తాపూర్ జనవరి24,ప్రభాతవార్త :**
ఎలక్ట్రికల్ బైక్ షోరూం లో భారీ అగ్ని సంభవించి 45 ఎలక్ట్రికల్ వాహనాలు పూర్తిగా దగ్ధం అయిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. స్థానికులు, షోరూం యజమానులు వివరాల ప్రకారం.. హైదర్ గూడ లోని ఎర్రబోడ ప్రాంతంలో గత ఏడాది నూతనంగా ఎలక్ట్రికల్ బైక్ షో రుమ్ ప్రారంభించారు. ఇది ఇలా ఉండగా శనివారం ఉదయం షోరూమ్ లో 45 ఎలక్ట్రికల్ వాహనాలు ఒక్కసారిగా బ్లాస్ట్ అయ్యి కాలిపోయాయి. క్షణాల్లో మంటలు దట్టమైన పొగలతో భారీగా వ్యాపించాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఏం జరుగుతుందో తెలియక స్థానికులు పరుగులు తీశారు. షోరూం పైన అపార్ట్మెంట్లో ఉన్న రెండు రెండు కుటుంబాలు కూడా తమ ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. స్థానికులు తీవ్ర భయాందోళనంతో డయల్ 100 తో పాటు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఓ సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్లు కష్టపడి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సుమారు కోటి రూపాయల ఆస్తి నష్టం జరిగిందని బైక్ షోరూం యజమానులు లబోదిబోమన్నారు. ఉదయం పూజ చేసి బయటకు వచ్చే లోపే బైక్స్ బ్లాస్ట్ అయ్యాయి. అయితే వాహనాలు బ్లాస్ట్ అయ్యాయా లేదంటే షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదం జరిగిందో తెలియాల్సి ఉంది. రాజేంద్రనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉత్సాహంగా " లవ్ మైఇండీ డాగ్ షో"



డాగ్‌షోలో పాల్గొన్న అక్కినేని అమల, సలీల్‌మూర్తి తదితరులు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**
బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ -మార్స్ పెట్‌కేర్ సంయుక్తంగా నిర్వహించిన లవ్ మైఇండీ డాగ్ షో మూడవ ఎడిషన్ వైభవంగా జరిగింది. దోమల్‌గూడలోని చైతన్య విద్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వందలాది మంది వీధి కుక్కల ప్రేమికులు తమ ఇంటి కుక్కలతో పాల్గొన్నారు. ఈ షోలోయంగ్/వైజ్ ఇండీ, గ్రేట్ ఇండీ వంటి విభాగాలలో పోటీలు జరిగాయి. ప్రతి విభాగంలో విజేతలను ఎంపిక చేసి, మార్స్ పెట్‌కేర్ నుండి ప్రత్యేక బహుమతులు అందజేశారు. పోటీలతో పాటు, పెంపుడు జంతువుల సంరక్షణ గురించి అవగాహన కల్పించే కార్యక్రమాలు, పశువైద్య సలహాలు వంటివి కూడా నిర్వహించారు. ఈసందర్భంగా బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ వ్యవస్థాపకురాలు అమల అక్కినేని మాట్లాడుతూ ఈ కార్యక్రమం వీధి కుక్కల పట్ల ప్రేమను పెంపొందించడంతో పాటు, వాటి సంరక్షణ గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. మార్స్ పెట్‌కేర్ ఇండియా ఎండీ సలీల్ మూర్తి మాట్లాడుతూ, "పెంపుడు జంతువుల సంక్షేమానికి తమకంపెనీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# ఓటు చైతన్యం ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యం

**- రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్**




ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్, చిత్రంలో వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**
ఓటు చైతన్యం ద్వారానే నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మించవచ్చునని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ పిలుపునిచ్చారు. శనివారం విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవ సభ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిదిగా హాజరైన డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ నాగరికత సుదీర్ఘ ప్రయాణం సాధించిన విజయం ప్రజాస్వామ్యమని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ఓటు మాత్రమేనని అన్నారు. ఒక్క ఓటు కూడా గెలుపోవటములను నిర్ణయించగలదని, కాబట్టి ప్రతి ఓటు విలువైనదని, గతంలో ఒక్క ఓటు గెలుపోటములను ప్రభావితం చేసిన సందర్భాలను ఉదాహరించారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు మాట్లాడుతూ ఈ నేపథ్యంలోనే యువత తాము నివసిస్తున్న పరిసరాలలో ఓటు చైతన్యం కోసం కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో జి.హెచ్.ఎం.సి. డిప్యూటీ కమిషనర్ సుధాకర్, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. విజయ్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ కృష్ణ కుమార్, వైస్ ప్రిన్సిపల్స్ వెంకట్ ఈశ్వర్, డాక్టర్ ఆర్.లావణ్య, అసోసియేట్ ప్రొఫెసర్ తిరుపతయ్య, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగ అధ్యక్షులు డాక్టర్ పద్మజ, రాజనీతి శాస్త్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎస్. రమాదేవి, ఎన్.ఎస్.ఎస్ . యూనిట్స్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఓ. పద్మజ, డాక్టర్. మహేష్, డాక్టర్ మల్లికార్జున్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మెడికల్ షాప్‌పై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు



అడ్డగుట్టలో కాలం చెల్లిన, నకిలీ మందులను స్వాధీనం చేసుకున్న డ్రగ్ కంట్రోల్ అధికారులు

**అడ్డగుట్ట, జనవరి 25 ప్రభాతవార్త:** కాలం చెల్లిన నకిలీ మందులను విక్రయిస్తున్న ఓ గోదంపై డ్రగ్స్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించి రూ.2.20లక్షల విలువ చేసే మందులను స్వాధీనం చేసుకున్న సంఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్డగుట్ట సెంటర్ గంగాజమున హోటల్ సమీపంలో సిద్ధి శ్రీధర్ అనే వ్యక్తి ప్రభుత్వం నుంచి డ్రగ్ కంట్రోల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా 27 రకాల మందులను నిలువ ఉంచి గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నట్లు డ్రగ్స్ కంట్రోల్ అధికారులకు సమాచారం అందింది. విషయం తెలుసుకున్న యాంటీ నార్కోటిక్స్ డ్రగ్స్ డిజి.కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి సికింద్రాబాద్ డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ బి.గోవింద్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ లైసెన్ లేకుండా మందులను నిల్వ ఉంచిన, విక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు.

# బంజారాహిల్స్ లో ఘోర రోడ్డు ప్రమాదం

**-పుట్ పాత్ మీదకు దుసుకువెళ్ళిన కారు - నిద్రిస్తున్న వ్యక్తి మృతి**

**పంజగుట్ట, జనవరి 25 (ప్రభాతవార్త):** బంజారాహిల్స్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో ఘటన జరిగింది. విపరీతమైన వేగంతో వచ్చిన కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. కారులో ఉన్న వ్యక్తులు పూటుగా మద్యం సేవించి ఉన్నారు. అర్ధరాత్రి సమయంలో ఆసుపత్రికి వచ్చిన రోగుల బంధువులు పలువురు ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్నారు. హఠాత్తుగా వచ్చి కారు డివైడర్‌పై ఎక్కి ఫల్టీలు కొట్టడంతో పాటు నిద్రిస్తున్న వారిపై దూసుకు వెళ్ళింది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురుకు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. సంఘటన జరిగిన వెంటనే కారులో ఉన్న వ్యక్తులు పరారయ్యారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులకూ వాహన రిజిస్ట్రేషన్ ప్రకారం నిజామాబాద్ జిల్లా కు చెందిన ఓ షార్ట్ ఫిల్మ్ దర్శకుడు అతని స్నేహితులు మద్యం సేవించి ఉండటం కారణంగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తు లో తేలింది.

# పాన్ మసాలా వ్యాపారి దారుణ హత్య

**కంటోన్మెంట్, జనవరి 25 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ కార్ఖానా పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యమైన పాన్ మసాల వ్యాపారి బొల్లు రమేష్ దారుణ హత్యకు గురయ్యాడు. కార్ఖానాలోని విక్రంపురి కాలనీ ప్రాంతానికి చెంది బోల్ల రమేష్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు కమల్ సపంద్ ప్రధాన డీలర్గా పాన్ మసాలా వ్యాపారం చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన సాజీద్ తోపాటు మరో ముగ్గురు వ్యక్తులు ఈనెల 18వ తేదీన ఆయన వద్దకు వెళ్లి పెద్ద ఎత్తున పాన్ మసాలాల కొనుగోలు చేశారు. ఆ సరుకుకు సంబంధించిన డబ్బు ఇస్తామంటూ కాచిగూడకు రమేష్‌ను రమ్మన్నారు. డబ్బులు ఇస్తామంటూ మాయ మాటలు చెబుతూ రమేష్‌ను కారులో తీసుకెళ్లారు. సాయంత్రం వరకు తమ తోటి ఉంచుకొని అతన్ని బెదిరించి ఆన్‌లైన్‌లో 15 లక్షలు వసూలు చేశారు మరింత డబ్బు కావాలని బెదిరిస్తూనే తమ బండారం ఎక్కడ బయట పడుతుందోనని భయపడి అతన్ని హతమార్చాలని నిర్ణయించుకున్నారు ఖమ్మం సూర్యాపేట జాతీయ రహదారిపై కూసుమంచి మండలం లింగర్నా తండా. సమీపంలో దారి పక్కన మిర్చి తోటలోకి తీసుకెళ్లారు రమేష్ ఊపిరి ఆడకుండా తాళ్లతో కండువాతో గట్టిగా గొంతు నులిమి అర్ధరాత్రి చంపి వేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. మిరప తోటలో పడవేసిఆ తరువాత బండరాయితో మోదారు. గుర్తుపట్టలేని స్థితిలో రమేష్‌ను దారుణంగా హత్య చేసి అక్కడి నుండి పరారయ్యారు. ఈనెల 18వ తేదీన రమేష్ ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన రమేష్ భార్య జనని ఫిర్యాదు చేయడంతో కార్ఖానా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజీల ఆధారంగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నిందితు లను పట్టుకున్నారు.

**ఏ వన్ నిందితుడు అరెస్ట్..**

మిరప తోటలో రమేష్‌ను (51) అత్యంత దారుణంగా చంపివేసిన సంఘటనలో ఏ వన్ గా ఉన్న సయ్యద్ సజ్జాద్ (45)ను శనివారం అరెస్టు చేసినట్లు కార్ఖానా సిఐ రామకృష్ణ తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. పర్వేజ్ పరారీలో ఉన్నట్లు సమాచారం. వ్యాపారాలు లావాదేవీల కోణంలో ఈ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### తోటి మహిళను వేధిస్తున్న మహిళను కఠినంగా శిక్షించాలి

**ధర్నాచౌక్, జనవరి 25, ప్రభాతవార్త:** ఇంటి పక్కన ఉండే మహిళను వేధిస్తున్న మరో మహిళను కఠినంగా శిక్షించాలని సఖి జాతీయ మహిళా మండలి వ్యవస్థాపక ఛైర్మన్ నరాల సత్యానారాయణ డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సఖి జాతీయ మహిళా మండలి జాతీయ అధ్యక్షురాలు కంచర్ల మంజుషను, అదే అపార్ట్‌మెంట్‌లో పక్క ఫ్లాట్‌లో ఉండే గూడూరు హరి కుమారి అనే మహిళ దారిలో మొక్కలు అడ్డు పెడుతూ, పసుపునీళ్ల చల్లుతూ, గేటుకు కరెంటు వైర్లు కట్టటం వంటివి చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తూ వేధిస్తోందని ఆరోపించారు. ఒక దళిత మహిళను వేధిస్తున్న హరికుమారిపై గతంలోనే నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, ఏసీపీకి, డీసీపీకి కూడా ఫిర్యాదు చేశామని, అయినప్పటికీ పోలీసులు నామమాత్రంగా కేసు నమోదు చేయటం తప్ప కఠిన చర్యలు తీసుకోవటం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి, హరికుమారిని అరెస్ట్ చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సఖి జాతీయ మహిళా మండలి సభ్యులు సింగరాజు శ్యామల, భోగినేని వరలక్ష్మి, బత్తుల సుజాత, వేముల స్వరూప, మైల సురేఖ, యాసమ్ ఈశ్వరమ్మ, లక్కోజు వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### యూపిహెచ్‌సిలో అందిస్తున్న సేవలు అభినందనీయం



ముషీరాబాద్ యూపీహెచ్‌సీని సందర్శించిన పీఆర్‌సీ టీం

**ముషీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** యూపీహెచ్‌సీలో అందిస్తున్న సేవలు అభినందనీయమని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ప్రతినిధులు డాక్టర్ కవిత, డాక్టర్ మళవిక కొనియాడారు. శనివారం ముషీరాబాద్‌లోని యూపీహెచ్‌సీ సెంటర్‌ను వారు సందర్శించి, అక్కడ అందిస్తున్న సేవల గురించి మెడికల్ అధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డితో చర్చించారు. ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ సెంటర్‌ల ద్వారా ఔట్ పేషెంట్లకు అందిస్తున్న ల్యాబ్ సర్వీసులు, ఉచిత మందుల పంపిణీ, ఎన్‌సిడి సర్వీస్‌లు, యోగా వంటి కార్యక్రమాలు, అవగాహనా కార్యక్రమాలను తెలుసుకుని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్, భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థులకు అంబేద్కర్‌పై వ్యాసరచన పోటీలు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై వ్యాసరచన పోటిలలో గెలుపు పొందిన బహుమతులను అందచేస్తున్న బిజెపి నాయకులు

**బేగంబజార్, జనవరి 25 ప్రభాతవార్త:** సం విధాన్ గౌరవ అభియాన్‌లో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవిత చరిత్రపైవ్యాసరచన పోటిలను బేగంబజార్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటిలలో అంబేద్కర్ జీవిత చరిత్రపై బాలికలు వ్యాసరచన పోటిలలో పాల్గొన్నారు. ఈ పోటిలలో గెలుపుపొందిన బాలికలకు జిహెచ్ఎంసి బిజెపి ఫ్లోర్ లీడర్ గొంటి శంకర్ యాదవ్, గొల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి.పాండు యాదవ్, ప్రధాన కార్యదర్శి రఘునందన్‌యాదవ్, మహిళా మోర్చలు స్వప్న, సావిత్రి కన్యనపాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సీతలత చేతులమీదుగా బాలికలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ దయానంద్, బిజెపి నాయకులు బోయిని వెంకటేష్‌యాదవ్, యోగేష్, డి.చంద్రశేఖర్, కట్టరమేష్‌ముదిరాజ్, విజయ్‌యాదవ్, రామ్‌ప్రదీప్, రమేష్‌కుమార్‌అహిర్, దుర్గాయాదవ్, రమేష్‌వైకర్, జనార్దన్, కొటేశ్వర్, సంతోష్‌వర్మపాల్గొన్నారు.

### బోయిన్‌పల్లి ప్రభుత్వ పేరెంట్స్ మీటింగ్



కార్యక్రమంలో పాల్గొన్న జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, జనవరి 25 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థులచే బాలికలపై అఘాయిత్యాల స్కిట్‌తో పాటు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అతిథిగా విచ్చేశారు. ఫుడ్ ఫెస్టివల్, విద్యార్థుల ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయురాలు చాముండేశ్వరి, ఉపాధ్యాయులు కల్పన, శ్రీ లక్ష్మీ, గాయత్రి, ఉదయశ్రీ, ఇందిరా జ్యోతి, విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో సమర్థంగా పనిచేశారిని జంపన ప్రతాప్ ప్రశంసించారు.

### అర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించండి: కార్పొరేటర్



వినతి పత్రం అందిస్తున్న కార్పొరేటర్

**అల్వాల్, జనవరి 25 ప్రభాతవార్త:** అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని కోరుతూ అల్వాల్ సర్కిల్ అధికార యంత్రాంగానికి వెంకటాపురం సబిత అనీల్ కిషోర్ వినతి పత్రం అందించారు. శనివారం సర్కిల్ కార్యాలయంలోని అధికారులుతో కార్పొరేటర్ సమావేశమై ఇళ్ళకు సంబంధించి చర్చించారు. డివిజన్ పరిధి నుంచి సుమారు 5వేలు మంది ఇందిరమ్మ ఇళ్ళు కోసం ధరఖాస్తు చేసుకున్నారని ఆమె తెలిపారు. అర్హులను గుర్తించి న్యాయం చేయాలని సబిత అనీల్ కిషోర్ కోరారు.

### బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్‌లో ఉచిత వైద్య శిబిరం

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్‌లో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్, జిహెచ్ఎంసి సంయుక్త ఆధ్వర్యం లో శనివారం ఉచిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు పివి.నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో కామినేని హాస్పిటల్స్ సహకారంతో వందలాది మందికి మధుమేహం, రక్తపోటు, గుండెకు సంబంధించిన పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మనోహర్ రెడ్డి, కోశాధికారి దశరత్ , ఉపాధ్యక్షుడు కళ్యాణ్ నాయక్, నిమ్మల రాజశేఖర్, ఏ.కిషన్ రావు, జాలి వాకర్ కృష్ణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అనతికాలంలోనే ఎంతో అభివృద్ధి : ఎమ్మెల్యే



అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**నిజాంపేట్, జనవరి 25, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అనధికాలంలోనే ఎంతో అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్లు, బీటీ రోడ్లు పనులతో పాటు కమ్యూనిటీ హాల్ నిర్మాణము పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిజాంపేట్ గ్రామపంచాయతీ స్థాయి నుండి కార్పొరేషన్ స్థాయికి అనధికాలంలోనే ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో మా నాయకులు కేటీఆర్ ప్రత్యేక దృష్టితో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మోడ్రన్ కార్పొరేషన్‌గా అభివృద్ధి పరిచారని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రవి కిరణ్, కోలన్ మీనా సునీల్ రెడ్డి, రఘువేంద్ర రావు, బొర్రా దేవి చందు ముదిరాజ్, గాజుల సుజాత, ఆవుల పావని జగన్ యాదవ్, చిట్ల దివాకర్, కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, సయ్యద్ సలీం, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు సాంబాశివా రెడ్డి, మేకల మధుసూదన్, ప్రవీణ్, జశ్వంత్, రామకృష్ణ, స్వామి, దశరథ్, ముత్యాలు, దూసకంటి వెంకటేష్, అజయ్ చౌదరి, ప్రదీప్, కుమార్ రెడ్డి, నాగ శ్రీనివాస్, శివ, నర్సింహా రాజు, మహిళా నాయకురాలు స్వర్ణ కుమారి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, జర్నలిస్ట్ కాలనీ వెల్ఫేర్ అసోసి వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల హామీలన్నింటిని నెరవేర్చాం : కార్పొరేటర్ మాలతీ నాగరాజు



13.వ, డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మాలతీ నాగరాజు.

**నార్సింగి, జనవరి 25 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని 13.వ, డివిజన్ పరిధిలో గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చామని కార్పొరేటర్ రావులకోళ్ల మాలతీ నాగరాజు పేర్కొన్నారు. శనివారం కార్పొరేషన్ పరిధిలోని 13.వ, డివిజన్‌లో రూ. 69.లక్షలతో వెస్టర్న్ కాలనీలో సీసీ రోడ్లు, పార్కు, హిమగిరి కాలనీలో సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజి, చంద్రయ్య కాలనీలో సీసీరోడ్లు వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాసేవ చేయడంలో కలిగే సంతృప్తి అనంతమైందన్నారు. తీసుకోవడం కంటే ఇవ్వడంలో కలిగే ఆనందం వెలకట్టలేనిదన్నారు. ఏ విశ్వాసంతో ప్రజలు నన్ను సర్పంచ్‌గా, కార్పొరేటర్‌గా ఎన్నుకున్నారో దానికి కట్టుబడి పీరం చెరువు గ్రామ పంచాయతీని, 13.వ, డివిజన్‌లలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేయించానని తెలిపారు. భూగర్భ డ్రైనేజి, మంచినీటి పైప్‌లైన్, వీధి దీపాలు, సీసీ రోడ్లు, స్మశాన వాటికలు, ఓపెన్‌జిమ్‌లు, పార్కులు, అదనపు తరగతి గదులు, కమ్యూనిటీహాళ్లు ఇలా ప్రజలకు ఉపయోగపడే అనేక మౌళిక వసతులను కల్పించానని వివరించారు. ప్రజలిచ్చిన అధికారంతో నిత్యం వారి మధ్యలో తిరుగుతూ వారి ఇబ్బందులను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించానని కార్పొరేటర్ మాలతీ నాగరాజు తెలిపారు. ప్రజల నమ్మకంను నిలబెట్టుకున్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు, వివిధ కాలనీలకు చెందిన ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హెబ్రోన్ చర్చ్ లో వివాదాలకు ఇక ఫుల్ స్టాప్

### -ట్రస్ట్, సొసైటీ సభ్యులంతా ఏకతాటిపై ముందుకు సాగాలని నిర్ణయించి

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవులకు గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమైన గోల్కొండ క్రాస్ రోడ్ లోని హెబ్రోన్ చర్చ్ లో వివాదాలకు అవకాశం లేకుండా ట్రస్ట్, సొసైటీ సభ్యులంతా ఏకతాటిపై ముందుకు సాగాలని నిర్ణయించినట్లు ట్రస్ట్ వైస్ చైర్మన్ ఇమ్మనుయుల్, సొసైటీ చైర్మన్ జాన్ సుందరం తెలిపారు. శనివారం గోల్కొండ క్రాస్ రోడ్ లోని హెబ్రోన్ చర్చ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సొసైటీ ట్రస్టులు రాజీపడి చర్చ్ నిర్వహణ బాధ్యతలు చేపడుతున్నామన్నారు. స్థానికంగా ఉన్న కమిటీకి చర్చ్ లో ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించడానికి అర్హత లేదన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర రావు స్థానికంగా ఉన్నవారిని కలుపుకొని ఇబ్బంది కలిగిస్తున్నారని , రాగి వీరాచారి క్రిమినల్ కాదని ఆయన కూడా చర్చ్ సభ్యుడేనని అన్నారు. గత 20 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ట్రస్ట్ , సొసైటీల మధ్యనే కేసులు నడుస్తున్నాయి కానీ వ్యక్తిగతంగా కాదన్నారు. ఇరువురు రాజీపడి చర్చ్ నిర్వహణ కొనసాగిస్తున్నమన్నారు. న్యాయస్థానం కూడా ట్రస్ట్, సొసైటీ కలిసి నిర్వహణ చేయాలని సూచించిందని, కోర్టు సూచన మేరకు రాజీపడి కొనసాగిస్తుంటే స్థానికత పేరుతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రభుత్వం తమకు తగిన రక్షణ కల్పించాలని కోరారు. పోలీసు లు కూడా తమ సహకరించాలని, గత నాలుగు నెలలుగా వచ్చిన చర్చికి సంబంధించిన ఆదాయానికి సంబంధించిన లెక్కలను చూపాలని కోరారు. లోకల్ వాళ్లు దీనిని ఇక్కడ చర్చ్‌గా భావిస్తున్నారు, కానీ హెబ్రోన్ చర్చ్ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చర్చలకు ప్రధాన కార్యాలయంగా కొనసా గుతుందని స్పష్టం చేశారు. కోర్టులో కొనసాగుతున్న కేసుల కు సంబంధించిన అంశాలు సొసైటీ తరపున వీరాచారి, ట్రస్ట్ తరపున వెంకటేశ్వరరావు చూస్తున్నారన్నారనిస్పష్టం చేసారు.

## నాణ్యమైన విద్యుత్ పరికరాలతోనే ప్రమాదాల నివారణ

**- ప్రభుత్వ ప్రధాన విద్యుత్ తనిఖీ అధికారి సిహెచ్.రామాంజనేయులు**

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**

నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడినప్పుడే విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చునని ప్రభుత్వ విద్యుత్ తనిఖీ అధికారి (సిఈఐజి) సిహెచ్.రామాంజనేయులు అన్నారు. ఈమేరకు శనివారం తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జేసి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ వార్షికోత్సవ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈసందర్భంగా కాంట్రాక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే నాయనమైన విద్యుత్ పరకాల వాడాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా నివారణ చర్యలపై దృష్టి పెట్టకపోవడంతో అగ్నిప్రమాద ఘటనలు పెరుగుతున్నాయన్నారు. ఐఎస్ ప్రమాణాలతో తయారు చేసిన ఎలక్ట్రిక్ ఉపకరణాలనే అన్ని ప్రదేశాల్లో ఉపయోగించాలని విద్యుత్ మరమ్మత్తులు క్వాలిఫైడ్ ఎలక్ట్రిషియన్‌తోనే చేయించాలని సూచించారు. ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు మాజీ సభ్యుడు నక్క యాదగిరి మాట్లాడుతూ ఇంట్లో దీపం వెలిగించి బయటికి వచ్చేయడం, విద్యుత్ సరఫరాలో లోపాలను గుర్తించకపో వడం, ఫైర్ ఆడిట్ నిర్వహించక పోవడంతో పాటు మానవ తప్పిదాలు వంటివి అగ్నిమాదాలకు కారణమవుతున్నాయన్నారు. విద్యుత్ ద్వారా నడిచే రిఫ్రిజిరేటర్, ఓవెన్లను గాలి, వెలుతురు బాగా వచ్చే చోట ఉంచాలని అధిక ఓల్టేజీ ఉన్న ఉపకరణాలకు ఎర్తింగ్ ఉన్న 3పిన్ సాకెట్లను వాడాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎలక్ట్రికల్ విద్యుత్ తనిఖీ అధికారి డిప్యూటీ డి.ఈ. అంతటి రాజు, నేమాల బెనర్జీ, మేడ్చల్ అధ్యక్షులు ఏ మహేందర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నామని వెంకటేష్ నేత, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.పెద్ద పుల్లారావు, పి.వేణు బాబు, వి. సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న సిఈఐజి రామాంజనేయులు, నక్కాయాదగిరి, జెసిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

## ఉత్సాహంగా "రన్ ఫర్ రోడ్ సేఫ్టీ"



5కెరన్‌లో పాల్గొన్న రన్నర్లు, విద్యార్థులు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :**

దగౌడియం స్కూల్ తన పదో వార్షికోత్సవం సందర్భంగా శనివారం రన్ ఫర్ రోడ్ సేఫ్టీ అనే కార్యక్రమం నిర్వహించింది. సమాజ సంక్షేమం, పౌరస్పృహ పట్ల నిబద్ధతతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రన్‌ను సంగారెడ్డి ఎస్పీ రూపేష్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సురక్షితమైన, బాధ్యతాయుతమైన సమాజం కావాలంటే రహదారి భద్రత చాలా ముఖ్యమని ఆయన చెప్పారు. ప్రజల్లో అవగాహన, ఫిట్‌నెస్, సామాజిక బాధ్యత అనే సంస్కృతిని పెంపొందించడంలో గౌడియం పాఠశాల నిరంతర కృషి చేస్తోందని రూపేష్ ప్రశంసించారు. 2కే, 5కే, 10కే రన్ విభాగాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది సహా సుమారు 1000 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల సిబ్బంది సైతం చురుగ్గా పాల్గొనడం ఫిట్‌నెస్, సామాజిక బాధ్యతను ప్రోత్సహించడంలో ఆదర్శంగా ఉండటానికి వారి అంకిత భావాన్ని చూపింది. ఈ సందర్భంగా గౌడియం స్కూల్ వ్యవస్థాపకురాలు కీర్తిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత అంటే కేవలం నిబంధనలు పాటించడం మాత్రమే కాదు. ఇది శ్రద్ధ, బాధ్యతలతో కూడిన అంశం అని అన్నారు. ప్రజ లను ప్రభావవం చేసే కార్యక్రమాలు నిర్వహించడం పాఠశాల దార్శనిక నాయకత్వానికి నిదర్శనం అని పేర్కొన్నారు.

## రంగానగర్ యువజన సేవా సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరావు విజయం



అధ్యక్షుడిగా నియామకపత్రం అందుకుంటున్న వై.శ్రీనివాసరావు

**ముషీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:**

రంగానగర్ యువజన సేవా సంఘం అధ్యక్షునిగా భోలక్‌పూర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ రావు విజయం సాధించారు. శనివారం రంగానగర్ కమ్యూనిటీహాల్‌లో జరిగిన ఎన్నికల్లో స్థానికంగా 190 ఓట్లు ఉండగా 189 మంది ఓటు వేశారు. పోలైన ఓట్లలో వై.శ్రీనివాసరావుకు 113 ఓట్లు రాగా, ప్రత్యర్థి సుక్కా నాగేష్‌కు 78 ఓట్లు వచ్చాయి. ఎన్నికల అధికారులు వై.శ్రీనివాసరావును అధ్యక్షునిగా ప్రకటించి, నియామక పత్రం అందచేశారు. ప్రధాన కార్యదర్శిగా పానుగంటి వినోద్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. నిత్యం అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి పి.మహేష్, వై.మల్లేష్, ఈశ్వర్, శంకర్, మప్పిడి నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా విజయం సాధించిన వై.శ్రీనివాసరావును పలువురు అభినందించారు.

## వైద్యరంగంలో ఆధునిక పితామహుడు డాక్టర్ కాకర్ల సుబ్బారావు

### -నిమ్స్ డైరక్టర్ నగరి బీరప్ప...

### -నిమ్స్ లో కాకర్ల శత జయంతి ఉత్సవాలు

**పంజగుట్ట, జనవరి 25 (ప్రభాతవార్త):**

పద్మశ్రీ ప్రొఫెసర్ కాకర్ల సుబ్బారావు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రేడియాలజిస్ట్, నిజాం వైద్య విజ్ఞాన సంస్థను ప్రతిష్ఠాత్మకంగా తీర్చి దిద్దిన వ్యవస్థాపక సంచాలకులు. సామాన్యుల సేవకై జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు. నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి గౌ: నందమూరి తారక రామారావు ఆహ్వానం మేరకు, మాతృ భూమి సేవకై మరలి వచ్చి, నిజాం ఆర్థోపెడిక్ మరియు సూపర్ స్పెషాలిటీ అనే ఒక ప్రభుత్వరంగ సంస్థను కార్పొరేట్ స్థాయిలో నిలబెట్టి జాతీయ స్థాయిలో నిమ్స్ కు ఒక ప్రముఖ స్థానం కట్టబెట్టిన దార్శనికుడు. పలువురు వక్తలు కొనియాడారు. శనివారం నిమ్స్ లో కాకర్ల శత జయంతి ఉత్సవాలు రేడియాలజీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథి గా డా: నగరి బీరప్ప మాట్లాడుతూ.. నేను ఒక సర్జన్ అయినప్పటికీ ఎన్నో సర్జరీ సంబంధ విషయాలు, మెలకువలు నేర్చుకున్నానని, ఆయన ఎన్నో అంశాలను ముఖ్యంగా రేడియాలజీ సబ్జెక్టు ను ఆయన ద్వారా నేర్చుకున్నానని చెప్పారు. ఆయన అనంతమైన విజ్ఞానం అబ్బురం అని చెప్పారు. ఆయన ఒక గొప్ప అడ్మినిస్ట్రేటర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ డా: లీజా రాజశేఖర్ గారు, ప్రొఫెసర్ జ్యోత్స్నా రాణి, డా: ఎన్. కవిత, డా: శ్రీదేవి, డా: సుబ్బలక్ష్మి, ప్రొఫెసర్ అండ్ హెడ్ రేడియోడయాగ్నోసిస్ డా: అనుకపూర్, సుచంద, డా: మార్త రమేశ్ , ప్రజా సంబంధాల అధికారి సత్య గౌడ్ పాల్గొని ప్రసంగించారు. మరియు కాకర్ల కుటుంబ సభ్యులు డా: మధుసూదన్, శ్రీమతి సబిత, డా: సుశృత్, శ్రీమతి శోభ, పాల్గొన్నారు. ఇంకా సొసైటీ ఆఫ్ ఇండియన్ రేడియోగ్రాఫర్స్ అకాడమిక్ డైరెక్టర్ దామోదర నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్ వ్యాఖ్యాత గా వ్యవహరించారు.

### అంతర్జాతీయ సాంస్కృతిక సారస్వత సంఘం పురస్కారాలు

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**

సమీకృత అంతర్జాతీయ సాంస్కృతిక సారస్వత సంఘం(ఇట్క్లా) అధినేత, సంస్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లిలో దూరదర్శన్ పూర్వ డైరెక్టర్, శ్రీవేంకటేశ్వర భక్తిఛానల్ పూర్వ సీఈవో డాక్టర్ పాలకుర్తి మధుసూదన్‌రావుకు అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. దశాబ్దాలుగా తెలుగు సాంస్కృతిక సారస్వత కళా రంగాలకు తెలుగు నాట, మూడు దశాబ్దాలుగా ,విశిష్ట సేవలందిస్తూ ,తెలుగు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు విశిష్ట సేవలందిస్తున్న వివిధ దేశాల ప్రవాస తెలుగు సంఘాలను, వ్యక్తులను దేశంలోనూ, విదేశాల్లో గౌరవిస్తున్న ఇట్క్లా విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన మధుసూదన్‌రావుతో పాటు ప్రముఖ సీనియర్ పాత్రికేయుడు, ఇటీవల టుడే ఇండియా చానల్‌కు సి.ఇ.ఓ గా నియమితులైన మహమ్మద్ రఫీలను సంక్రాంతి సంక్రాంతి పురస్కారాలను అందించి గౌరవించారు. కిన్నెర సంస్థ అధినేత కిన్నెర రఘురాం, కిన్నెర విజయకుమార్, కథక నృత్య గురు అంజుబాబు, సమైక్య భారతి సత్యనారాయణ, ప్రముఖ గాయకులు డి.ఏ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి అందజేత



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందచేస్తున్న మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్తలు

**అఫ్జల్‌గంజ్, జనవరి 25 ప్రభాతవార్తం:**

అనారోగ్యంతో భాదపడుతున్న ఓ రోగికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్ధికసహాయం మంజూరు చేశారు. ఈసందర్భంగా గోషామహల్ నియోజకవర్గం ప్రాంతానికి చెందిన బాబుసింగ్ గత కొద్ది రోజులనుంచి అనారోగ్యానికి గురయ్యాడు. ఆర్ధిక పరిస్దితులు బాగలేకపోవడంతో మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్‌గుప్తదృష్టికి తీసుకువెళ్లాడు. వెంటనే అనారోగ్యంతో బాధపడుతున్న బాబుసింగ్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్ధిక సహాయం కింద చెక్కును మంజూరు చేయించారు. మంజూరైన చెక్కును గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్ద మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త చేతుల మీదుగా బాబుసింగ్‌కు అందచేశారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### వీధి దీపాలు సమస్య శాస్వత పరిష్కారం: కార్పొరేటర్



వీది దీపాలు ఏర్పాటును పరిశీలిస్తున్న కార్పొరేటర్

**అల్వాల్, జనవరి 25 ప్రభాతవార్త:** కౌకూర్ పరిసర ప్రాంతాలులో వీది దీపాలు సమస్యను శాస్వతంగా పరిష్కరించడం జరుగుతోందని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. శనివారం కౌకూర్ ప్రధాన రహదారి నుంచి బర్సా పేట్ వరకు ఏర్పాటు చేస్తున్న వీది దీపాలు పనులను కార్పొరేటర్ పరిశీలించారు. సురభి కాలనీ, శీతల్ కాలనీ, ప్రియ దర్శిని, భరత్‌నగర్, బృందావన్ ఎన్‌క్లేవ్‌లుతో పాటుగా హెచ్ఎంటి కాలనీ, మంగాపురం, సాయి సూర్య, రైల్వే ఎంప్లాయిస్ కాలనీ, మా సంతోషి వాసులకు వీది దీపాలు సమస్యలు తీరనున్నాయని జితేందర్‌నాథ్ తెలిపారు.

### అమర గాయకులు ఘంటసాల, ఎస్పీబాలు




గాయకుడు సౌమిత్రిలను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ కళల్ని కళాకారులను ప్రోత్సహించాలని అంతర్జాతీయ గాయకుడు, స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు అన్నారు. శనివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో స్వరరంజని సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అమర గాయకులు అందించి మధురగీతాలాపన కార్యక్రమం గాయకుడు, ఎ.సౌమిత్రి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా 'సరిగమలు గలగలలు' పేరుతో తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి కార్యక్రమం సౌమిత్రి స్వరసారథ్యంలో గాయనీ గాయకులు విజయమూరి రేవతి, లక్ష్మీశాంతి, స్వరమాలక్ష్మి, కె.జయంతి కుమార్, నందగోపాల్, బాల్‌రెడ్డి తదితరుతు అద్భుతంగా గానం చేశారు. కార్యక్రమంలో అరవింద్‌ఆర్ట్స్ అధినేత కట్టా రఘువీర్‌గౌడ్,

### లక్ష్మీనగర్‌లో గుర్తు తెలియని మృత దేహం లభ్యం

**మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 25 ప్రభాతవార్త :** లక్ష్మీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల ప్రక్కన మృతి చెంది ఉన్న ఓ వ్యక్తి మృత దేహాన్ని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ పైడినాయుడు కథనం ప్రకారం.... శనివారం ఉదయం పది గంటల సమయంలో లక్ష్మీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల ప్రక్కన 45 నుంచి 50 సంవత్సరాలు వయస్సు గల గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. మృతుడి దేహంపై నలుపు రంగు షర్టు, ఫ్యాంటు ఉన్నాయి, ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నార్సింగి మున్సిపాలిటీని రాజధానికి ధీటుగా అభివృద్ధి చేశాం

**- మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



మంచిరేవులలో నిర్మితమవుతున్న మల్టీపర్పస్ హాల్ పనులను పరిశీలిస్తున్న చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్.

**నార్సింగి, జనవరి 25 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపాలిటీని రాజధాని హైదరాబాద్ మహానగరానికి ధీటుగా అభివృద్ధి చేశామని చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం నార్సింగి మున్సిపల్ మంచిరేవులలో రూ. 4.50కోట్లతో నిర్మితమవుతున్న మల్టీపర్పస్ హాల్ పనులను ఆమె పరిశీలించారు. అధికారులకు నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని, పది కాలాల పాటు ప్రజలకు సేవలు అందించేలా నిర్మించాలని సూచించారు. ఈ సందర్భంగా నాగపూర్ణ మాట్లాడుతూ పాలకవర్గ సభ్యులు, అధికారుల సహకారంతోనే పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీహాళ్లు, సీసీరోడ్లు, హైమాస్ట్ లైట్లు, డివైడర్, చౌరస్తాల సుందరీకరణ పనులు, భూగర్భ డ్రైనేజీ, పార్కులు వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్‌గా గెలుపొందానని, కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో చైర్ పర్సన్‌గా నియమితులయ్యి నార్సింగి మున్సిపాలిటీని అభివృద్ధిలో పరుగులు పెట్టించానని నాగపూర్ణ వివరించారు.

### ప్రజాస్వామ్యంలో ప్రజల వజ్రాయుధం ఓటు : నరేందర్‌రెడ్డి

**నార్సింగి, జనవరి 25 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ప్రజల వజ్రాయుధం ఓటు అని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరనలో జాతీయ ఓటరు దినోత్సవంను ఘనంగా జరిపారు. బిఎల్ఓలు నరేందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు స్థానిక ప్రజలతో కలిసి ఓటు హక్కును అందరం వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు తీర్పు ప్రభుత్వాలను శాసిస్తుందని, పని చేసే వారికి పట్టం కట్టేందుకు ఓటు తిరుగులేని ఆయుధమని, ఈ ఓటు హక్కును పొందాలంటే ప్రతి ఒక్కరూ ఓటరు గుర్తింపు కార్డును పొంది ఉండాలని సూచించారు. కార్యక్రమంలో లత, వరలక్ష్మీ, స్వాతి, స్వర్ణలత, ఉపాధ్యాయులు, పురప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

### పాతబస్తీలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు



జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పులిపాటి రాజేష్ కుమార్

**చార్మినార్, జనవరి 25 ప్రభాతవార్త :**

పాతబస్తీ దూద్‌బౌలిలోని శాంతి నికేతన్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తమ పేర్లను ఓటర్ లిస్ట్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్దులతో ప్రతిజ్ఞ చేయించారు. పోటీలలో గెలు పొందిన విద్యార్దులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫలక్‌నుమా సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పుష్పాలాకూర్, బహదూర్‌పుర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ ఫయాజ్, ప్రధాన కార్యదర్శి బిలాల్ శాంతి నికేతన్ హైస్కూల్ ప్రిన్సిపాల్ శశిరేఖ, కరస్పాండెంట్ రవిరాజ్, బిల్ కలెక్టర్ రవిరాజ్, అధ్యాపకులతో పాటు పలువురు పాల్గొన్నారు. కాగా పాతనగరంలోని పలు ప్రాంలతాలలో శనివారం జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి.

### చార్మినార్ ప్రాంతంలో జాతీయ జెండా ప్రదర్శన ర్యాలీ




పాతబస్తీ చార్మినార్ పరిసర ప్రాంతాలలో జాతీయ జెండా ప్రదర్శన ర్యాలీ

**చార్మినార్, జనవరి 25 ప్రభాతవార్త :**

పాతబస్తీలో 26వ తేదీన 76వ గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్, విద్యా సంస్థలు విద్యార్దులకు వ్యాసరచనతో పాటు పలు పోటీలు నిర్వహించాయి. 26వ తేదీన విజేతలకు బహుమతులు, సర్టిపికెట్లను విద్యా సంస్థలు అందజేయనున్నాయి. కాగా 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుని మదీనా సర్కిల్‌లోని మహ్మద్ క్యాప్ మార్ట్ ఆధ్వర్యంలో శనివారం చార్మినార్ నుంచిమదీనా సర్కిల్‌లోని మహ్మద్ క్యాప్ మార్ట్ వరకు తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మహ్మద్ క్యాప్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాజ్ బుఖారి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఘనంగా గణతంత్ర దినోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కాగా అగర్వాల్ శిక్షా సమితి, సాలార్‌జంగ్ మ్యూజియం, జూ పార్కు, హైకోర్టులో గణతంత్ర దినోత్సవా ఉత్సవాలను ఘనంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేశారు.

## కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటా : రామక్రిష్ణ



2వ వార్డు ఇందిరమ్మ నగర్‌లో ప్రజా ససమస్యలు తెలుసుకుంటున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

**కంటోన్మెంట్, జనవరి 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం 2వ వార్డు ఇందిరమ్మ నగర్‌లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఇందిరమ్మ నగర్‌లో ఎసీసీసీ రోడ్డు ఏర్పాటు చేసి నందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బస్తీలో రోడ్లు,డ్రైనేజీలు అస్తవ్యస్థంగా ఉన్నాయని ఆయన దృష్టికి తెచ్చారు. పెండింగ్ సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు బిజెపి అధ్యక్షుడు శ్రవన్, నాయకులు మాధరపు అశోక్, చిట్టిబాబు, శ్యామ్,మమత, జై యాదవ్, జగన్, మల్లేశ్, రేఖ పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి : కొంతం దీపిక



రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో భారత్ సంవిధాన్ సభలో ప్రసంగిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

**కంటోన్మెంట్,జనవరి 25 ప్రభాతవార్త:** అంబేద్కర్ జీవి చరిత్ర ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో భారత్ సంవిధాన్ గౌరవ అబియాన్ నిర్వహించిన సదస్సుకు ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం విలువలు, ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పిట్ల నాగేశ్, కంటోన్మెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ చిన్న వీరయ్య, మోండా డివిజన్ అధ్యక్షులు ప్రశాంత్,జితేందర్ గుప్త, నాయకులు నాగేశ్, సురేందర్, నరేందర్, హరి, టింకూ,అనీల్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 19వ డివిజన్ అధ్యక్షుడిగా శంకర్ ముదిరాజ్ నియామకం



శంకర్ ముదిరాజ్‌ను శాలువాతో సత్కరిస్తున్న కొలన్ హన్మంత్ రెడ్డి

**నిజాంపేట్, జనవరి 25, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి 19వ డివిజన్ అధ్యక్షులుగా ఆగం శంకర్ ముదిరాజ్‌ని నియమించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని శనివారం ఆగం శంకర్ ముదిరాజ్ కలిశారు. అనంతరం హన్మంత్ రెడ్డి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 18 డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ సీత రామ్ రెడ్డి, కొలన్ జనార్దన్ రెడ్డి, కొలన్ శంకర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, కె. పెద్ద జీత్తయ్య, కె. జీతందర్ రెడ్డి, కె. నారాయణ, కె సత్తి రెడ్డి, సి. జీత్తయ్య, నక్క రాము, అశోక్, కె. నారందర్ రెడ్డి, గొంగుల నవీన్, చిన్న సత్తి రెడ్డి, కె. బాలు, కొలన్ క్రిష్ణ రెడ్డి, కె. గోపాల్ రెడ్డి, కె. వీర రెడ్డి, డి. ఆంజనేయులు, కె. లచ్చి రెడ్డి, కె. రోమి రెడ్డి, కె. విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేద ప్రజలకు అన్యాయంగా ప్రజాపాలన సభలు

-సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్

**నిజాంపేట్, జనవరి 25, ప్రభాతవార్త**

గత నాలుగు రోజులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలో జరుగుతున్న ప్రజాపాలన సభలలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ ఒక ప్రకటనలో అన్నారు. అయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అనేక అవకతవకాలు జరుగుతున్నాయని పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని గుర్తు చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మొత్తం1వ డివిజన్ నుండి 33వ డివిజన్ వరకు ప్రతి డివిజన్లో వంద మందికి సొంత ఇల్లు వుండి భవనలు వున్న వారినే ప్రజ పాలనలో ప్రకటించిన లిస్టులో చేర్చారని కేవలం 10 మంది పేద ప్రజలకే నిజాంపేట్ ఇల్లు లేని వారికీ లిస్టులో వచ్చాయని అన్నారు. మరీ పేద ప్రజలు అప్లై చేసిన కాగితాలు ఏ చెత్త డబ్బాలో వేశారని ప్రశ్నించారు. అలాగే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అర్హులైన పేదలకు కాకుండా స్థానిక కార్పొరేటర్ వెనక వున్న కార్యకర్తలుకు ప్రభుత్వ పథకలైన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల లిస్టులోని పేర్లు చదివారని పేద ప్రజలు వాపోయారని అయన అన్నారు. వేంటనే అర్హులైన పేద ప్రజలకు కేటాయింపులు చేయాలనీ లేని పక్షంలో పెద్ద ఎత్తున పేద ప్రజలను సమీకరించి నిజాంపేట్ మున్సిపల్‌ను ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# చిత్తారమ్మ గుడి వద్ద అన్నదానం



భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేస్తున్న కూన శ్రీనివాస్ గౌడ్

**జీడిమెట్ల, జనవరి 25, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని శ్రీశ్రీ చిత్తారమ్మ దేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తజనం కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కంటెస్టెంట్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ శనివారం తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు అంతయ్య గౌడ్, ఆర్ బాలరాజ్, శంకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, జి నరసింహ, ఆర్ నరసింహ, సంజీవరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తా : ఎమ్మెల్యే తలసాని

**బేగంపేట జనవరి 25,ప్రభాతవార్త**

ప్రజలు వారి పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.శనివారం రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని నల్లగుట్ట జే లైన్ లో 80లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన లైబ్రరీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.పనులు సకాలంలో, నాణ్యతగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయ భవనం శిధిలావస్థకు చేరడంతో బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు పాత భవనం తొలగించి జీ ప్లస్ పద్దతిలో నూతన భవనాన్ని మంజూరు చేయించినట్లు తెలిపారు.కాగా బస్తీ వాసులు కమ్యూనిటీ హాలు నిర్మాంచాలని కోరగా అదనంగా మరో ఫ్లోర్ మంజూరు చేయడం జరిగిందని వివరించారు.భవనం వెనుక ఉన్న గ్రంధాలయానికి చెందిన ఖాళీ స్థలాన్ని కూడా వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు వేగంగా చేపడతామని గడచిన 10 సంవత్సరాల లో జరిగిన అబివృద్ధి పనులు అందుకు నిదర్శనమని చెప్పారు. నూతనంగా నిర్మిస్తున్న భవనంలో లైబ్రరీ కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు.అదే విధంగా బస్తీలోని రోడ్డు అధ్వానంగా మారిందని తెలియజేయడంతో నూతన రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్దం చేయాలని ఆదేశించారు.అదే విధంగా ఓపెన్ జిమ్,చిల్డ్రన్స్ ప్లే జోన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎమ్మెల్యే వెంట గ్రంధాలయ సంస్థ కార్యదర్శి పద్మజ,టీఎస్ఈడబ్ల్యూ ఐ డీసీ ఈఈ షఫీ,వాటర్ వర్క్స్ జీఎం వినోద్,హెచ్ఎంసీఏఈ శివకుమార్,హార్టికల్చర్ అధికారి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నల్లగుట్టలో లైబ్రరీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తలసాని.

## భారత రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి



అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య తదితరులు

**అడ్డగుట్ట,జనవరి 25 ప్రభాతవార్త:** భారత రత్న, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అడ్డగుట్ట డివిజన్ బిజెపి అధ్యక్షురాలు గాజుల సౌందర్య, హై స్కూల్ కరస్పాం డెంట్ ఎల్. శ్రీధర్‌లు తెలిపారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా, ప్రధాని మోదీ ఆదేశాల మేరకు శుక్రవారం తుకారాంగేట్‌లోని షిరిడి సాయి బాబా హై స్కూల్‌లో నిర్వహించిన సంవిధానం గౌరవ్ అభి యాన్ అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరికి తెలియపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హంసరాజ్, క్రిష్ణ, గెల్లు ఉదయ్ యాదవ్, శివాజి,రాజశేఖర్, వెంకట స్వామి, లక్ష్మణ్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిని కలిసిన తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు



యోగితారాణానుతో ఆచార్య నిత్యానందరావు

**నాంపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిని డా. యోగితారాణాను శనివారం రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. తెలుగు విశ్వవిద్యాలయం తెలుగుభాష, సాహిత్యానికి చేస్తున్న కృషిని వివరించి విశ్వవిద్యాలయం ప్రచురించిన పుస్తకాలను ఆమెకు అందజేశారు. రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాలకన్నా తెలుగు విశ్వవిద్యాలయం విభిన్నమైనదని విశ్వవిద్యాలయ ప్రత్యేకతలను ముఖ్యకార్యదర్శికి వివరించారు. తెలుగుభాషా విశ్వవిద్యాలయంగా గుర్తించి దీన్ని ప్రత్యేక దృష్టితో చూడాలని ఆయన యోగితారాణాను కోరారు.

## వైభవంగా స్వరభారతి త్యాగరాజ ఆరాధనోత్సవం



178వ త్యాగరాజ ఆరాధనోత్సవంలో కళాకారులు

**నాంపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**

178వ త్యాగరాజ ఆరాధనోత్సవం స్వరభారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ ఆరాధనోత్సవంలో వందమంది ప్రముఖ గాత్ర వాద్య నృత్యకళాకారులు, గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యంగా రాధ, పద్మావతి, శారద, మణికుమారిలు ఆలపించిన జగదానందకారక, ఎందరో మహానుభావులు, పంచరత్న కీర్తనలు ఆధ్యాత్మిక సౌరభావాలను గుభాళింపజేయగా కేశవదాసు వేణువు, రామునాయుడు వయోలిన్, జనార్ధన్, వీరాస్వామి, హరిలు మృదంగంపై అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. విజయభాస్కర్ ప్రతీ కీర్తనకి భావము, త్యాగరాజ వారి హృదయ స్పందనను క్లుప్తంగా వివరిస్తూ పండితులే కాదు పామరులను కూడా ఆస్వాదింపజేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.శ్రీనివాస్, డైరెక్టర్ జి.సంధ్య, మేనేజర్ ప్రసన్న తదితరులు కళాకారులను ఘనంగా సత్కరించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## వీధి దీపాల సమస్య పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



వీధి దీపాల మిషిన్లను పరిశీలిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, జనవరి 25 ప్రభాతవార్త:** నాచారం డివిజన్‌లో వీధి దీపాల సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కార్పోరేటర్ శాంతి సాయిన్ శేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు కార్పోరేటర్ వీదిదీపాల మిషన్ల సమస్యను తెలుసుకునేందుకు డివిజన్‌లో మిషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మట్లాడుతూ నాచారం డివిజన్లో నిచాలా ప్రాంతాలలో వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇదే విషయమే చాలాసార్లు అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. డివిజన్లోని పని చేయని అన్ని విద్యుత్ దీపాల స్థానంలో కొత్త గా లైట్లు ఏర్పాటు చేసే పనులు ప్రారంభమయ్యాయని కార్పోరేటర్ శాంతి సాయి జన శేఖర్ తెలిపారు. ఇంకా ఎక్కడైనా నాచారం డివిజన్లో వీధి దీపాల సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కార్పోరేటర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాచారం డివిజన్ మాజీ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి, విటల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్ మరియు ఎలక్ట్రికల్ సిబ్బంది ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యాప్రమాణాలే నవోదయ లక్ష్యం కావాలి -కార్పొరేటర్ కొలుకుల జగన్

**కుత్బుల్లాపూర్, జనవరి 25 ప్రభాతవార్త**

ఉన్నత విద్యాప్రమాణాలే నవోదయ విద్యార్థుల లక్ష్యంగా గత మూడుదశాబ్దాలుగా అభ్యున్నతి సాధిస్తుందని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. నవోదయ హైస్కూల్ వార్శికోత్సవ వేడుకలకు ఆయన ప్రైవేట్ పాఠశాలల సోసియేషన్ ఛైర్మెన్ పి.శివయ్యతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గిరి అధ్యక్షతన నిర్వహించిన వార్శికోత్సవ వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఉన్నతప్రమానాలతో కూడిన విద్యాబ్యాసానికి నవోదయ నిదర్శనంగా నిలిచిందన్నారు. ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ ఛైర్మెన్ పి.శివయ్య మాట్లాడుతూ కార్మికవాడలలో తక్కువఫీజులు, ఎక్కువ బాధ్యతలను నిర్వహిస్తూ ఉత్తమ ఫలితాలసాధనకు నవోదయ ఎంతో కృషి చేసిందన్నారు. నవోదయ హైస్కూల్ కరస్పాండెంట్ గిరి మాట్లాడుతూ తల్లిదండ్రుల అభిమానానికి ఉపాధ్యాయుల కృషితోడైతేనే ఇంతటివిజయం సాధ్యమైదన్నారు. పోటీప్రపంచంలో ఎలా విజయంసాధించాలనే లక్షసాధనదిశగా తమ విద్యార్థులు అన్నిరంగాలో ప్రతిభసాధిచడం తమపాఠశాలకు గర్వకారణమన్నారు. విద్యార్థుల విన్యాసాలతో వార్శికోత్సవ వేడుకలు పండగవాతావరణాన్ని, ఉత్రూతలూగించే నృత్య ప్రదర్శనలతో ఆహుతులను మత్రముగ్ధులను చేశాయి.

## దేశ భవితకు మనం వేసే ఓటే ఆధారం

తెలంగాణ అడ్వకేట్ జెఎసి కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి

**ముషీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** మనం వేసే ఓటు ఎంతో కీలకమైనదని, దేశ భవిష్యత్తు మనం వేసే ఓటు పైనే ఆధారపడి ఉంటుందని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మన దేశంలో పాలకులు, నాయకుల ప్రవర్తన వల్ల ప్రజాస్వామ్యం పైనే విశ్వసనీయత సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మేధావులు కేవలం విమర్శలకే పరిమితమై, అసహనంతో ఓటు వేయటానికే దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్యకరమైన అర్ధవంతమైన సామాజిక ప్రజాస్వామ్య పరిపాలన భావితరాలకు అందించాలంటే పౌరులు, యువ ఓటర్లు విజ్ఞత, వివేచనతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఒక మేధావి అన్నట్లు అవినీతిని సూటిగా ప్రశ్నించే ధైర్యం, సమయం నీకు లేనప్పుడు చాటుగానైనా ఓటుతో శిక్షించాలని గుర్తు చేశారు.

## యోగా స్టూడియోలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



గణతంత్ర దినోత్సవ వేడుకలలో సుశీల్ యోగా సభ్యులు

**ముషీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** దోమలగూడలోని సుశీల్ యోగా స్టూడియోలో ముందస్తున గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగా గురువులు సుశీల్, సాహిల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో పలువురు పాల్గొని జెండా వందనం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ఒంటికి ఎంతో మంచిదని, హెల్త్ ఫిట్‌నెస్ కోసం యోగా ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజ్వానా, సుమన్, సొనాలి, స్మిత, మోనిక, అనిల్, నిర్మల పాల్గొన్నారు.

## పేద వృద్ధులకు సహాయ పరికరాల పంపిణీ

**ముషీరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** పేద వృద్ధులకు అవసరమైన చేతి కర్రలు, మూడు చెక్రాల సైకిళ్లు, వాకర్స్ నీలాద్రి చిట్‌ఫండ్ సంస్థ సహకారంతో హెల్పేజ్ ఇండియా మరియు అప్సా స్వచ్ఛంధ సంస్థలు అందచేశాయి. శనివారం కవాడిగూడలోని బండనగర్ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 40మంది వృద్ధులు అవసరమైన పరికరాలను అందుకున్నారు. ఈ సందర్భంగా అప్సా తెలంగాణ ప్రాజెక్ట్ మేనేజర్ శ్యాం మాట్లాడుతూ వివిధ దాతల ద్వారా అవసరమైన వారికి సేవలు అందించటమే సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్సా మేనేజర్ ఆశిష్, కోఆర్డినేటర్ బొట్టు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**అత్తాపూర్ జనవరి25,ప్రభాతవార్త :** 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని డిసి రవి కుమార్ పేర్కొన్నారు.శనివారం ఓటర్ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో డిసి ఆధ్వర్యంలో ఓటర్ దినోత్సవం నిర్వహించారు.ఈ మేరకు అధికారులతో కలిసి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ బెంగాలీ స్వర్ణ శిల్పి వివేకానంద కాళి మాత మందిరం ఐదవ వార్శికోత్సవ ఉత్సవాలలో పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**కొంపల్లి, జనవరి 25, ప్రభాతవార్త**

రానున్న రోజుల్లో కూడా కొంపల్లి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పరుస్తామమని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం కొంపల్లి మున్సిపాలిటీ లోని వివిధ వార్డులలో సుమారు 2.79 కోట్ల రూపాయలతో చేపట్టనున్న బీటి రోడ్డు, సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ, వర్షపు నీరు నాల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీల్లో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి మౌలిక వసతులను కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, కొంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు సన్న రవి యాదవ్, చింతల రవీందర్ యాదవ్ (సంజు), మంజుల కుమార్ గౌడ్, మేడంశెట్టి సువర్ణ, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, తెల్ల కృష్ణవేణి వినోద్, శిరీష ప్రవీణ్, డప్పు కిరణ్, కోఆప్షన్ సభ్యులు వెంకటేష్, వార్డు అధ్యక్షులు, ప్యాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, డైరెక్టర్లు సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, సీనియర్ నాయకులు చింతల దేవేందర్ యాదవ్, రాకేష్, మహేష్, సుధా, రఘునాథ్, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, కాలనీలవాసులు కిట్టు, సూర్యనారాయణ, రవిశంకర్, రామభద్రం, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, రవికుమార్, శివకుమార్, రాజ్ కుమార్, శారదా తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

### దుండిగల్ పురపాలిక సంఘం పరిధిలో...

**దుండిగల్, జనవరి 25 ప్రభాతవార్త:** దుండిగల్ పురపాలిక సంఘం పరిధి భౌరంపేట కమాన్ నుండి బొడ్రాయి వరకు రూ,1కోటి10లక్షల నిధులతో నిర్మించిన సిసిరోడ్డు ప్రారంభోత్సవం, భ్రమరాంభికమల్లికార్జునస్వామి ఆలయం వద్ద రూ,90లక్షలు, బస్‌స్టాప్ నుండి బొడ్రాయి వరకు రూ,45లక్షల నిధులతో నిర్మించనున్న సిసిరోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే వివేకానంద్ పురపాలిక చైర్‌పర్సన్ క్రిష్ణవేణిక్రిష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ పద్మారావు, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, మౌనికవిష్ణువర్ధన్‌రెడ్డి, వనితబుచ్చిరెడ్డి, సునీతమురళీయాదవ్, ఫాక్స్‌చైర్మన్ బాల్‌రెడ్డి, డైరెక్టర్లు భీమ్‌రెడ్డి, సత్తిరెడ్డి, మహిపాల్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ ధర్మమైనది : దరువు అంజన్న

**దుండిగల్, జనవరి 25 ప్రభాతవార్త:** గత 30సంవత్సరాలుగా ఎస్సి మాదిగ, మాదిగ ఉపకులా ఎబిసిడి వర్గీకరణ జరగాలని జరుగుతున్న పోరాటం ధర్మబద్ధమైనదని ఓయు జెఏసి నేత దరువు అంజన్న పేర్కొన్నారు. గండిమైసమ్మ చౌరస్తాలో శనివారం జరిగిన డప్పుప్రదర్శనలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 1994న మొదలైన ఉద్యమం నేటికి నిరంతరంగా కొనసాగుతున్న వైనాన్ని ఆయన కొనియాడారు. ఉద్యమకాలంలో ఎందరో మాదిగ వీరులు అమరులైయ్యారని వారి త్యాగం వృధా కాదని, రేపు జరగబోయే ఎస్సి ఎబిసిడి వర్గీకరణ దానికి అంకితమన్నారు. ఉమ్మడి రాష్ట్రం మొదలుకొని నేడు స్వరాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో సైతం అందరూ ముఖ్యమంత్రులు వర్గీకరణకు మద్దతు తెలిపారని, సుప్రీం కోర్టు తీర్పు అనంతరం దేశంలో అందరికన్న ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మద్దతు తెలియజేశారన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో జరగబోయే లక్షడప్పులు-వేల గొంతుల మహా ప్రదర్శనను విజయవంతం చేసి మాదిగ, మాదిగ ఉపకులాల బిసి,ఎస్సి,ఎస్టిల ఐక్యత చాటుదామని పిలుపునిచ్చారు. డప్పుకళాకారులు రాష్ట్రం అధ్యక్షులు మేకల నరసింహ మాట్లాడుతూ మాల, మాదిగలు అయిన మనం ఎవటి వాటాలు వాళ్ళు పంచుకొని అన్నదమ్ములుగా కలిసుందామన్నారు. దుడ్డు రాహుల్ మాట్లాడుతూ మాదిగలు చేస్తున్న ధర్మ యుద్దానికి బిసిలు మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. బిసి కవులు, కళాకారులు, మేధావుల ఐక్యవేదికు సారథ్యం వహిస్తున్న దరువు అంజన్న త్యాగం గొప్పదని కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆనంద్‌మాదిగ, మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కోకన్వీనర్ దప్పు రామస్వామి, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ముక్కెర్ల లాలయ్యమాదిగ, జిల్లా కన్వీనర్ వెంకట్‌మాదిగ, తిరుపతన్న, రవిమాదిగ, యాదగిరి, అంజన్న, సాయిరాజ్, రజకసంఘం రాష్ట్ర నాయకురాలు అంజలి, అశోక్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



గండిమైసమ్మ చౌరస్తాలో నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న దరువు అంజన్న తదితరులు

# పదవులు పొందిన రెడ్లతో రాజీనామాలు చేయించాలి

**సైఫాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:**ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన రెడ్డి జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్‌రెడ్డి తన సామాజిక వర్గం కేవలం 7 శాతం మాత్రమే ఉండి రాజకీయాల్లో అత్యధిక పదవులు పొందడం ఎంతవరకు సమంజసమని సెంటర్ ఫర్ బెటర్ ఇండియా రిసెర్చ్ ఫౌండేషన్ ప్రశ్నించింది. సామాజానికి నీతులు చెప్పె ముందు తన సామాజిక వర్గం ఏమేరకు దానిని పాటిస్తుందో తెలుసుకుని సంఘీభావం, సలహాలు ఇస్తే సమాజం హర్షిస్తుందని, అంగీకరిస్తుందని ఫౌండేషన్ నాయకులు సూచించారు. అత్యధిక పదవులు పొందిన రెడ్లతో పదవులకు రాజీనామాలు చేయించి ఆ తరువాత వర్గీకరణకు మద్దతు తెలిపితే బాగుండెదని, సామాజిక న్యాయానికి కట్టుబడి ఉంటే తక్షణమే వారితో పదవులకు రాజీనామాలు చేయించాలని ఫౌండేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫౌండేషన్ డైరెక్టర్ మామిడి నారాయణ, ప్రతినిధులు మందాల భాస్కర్, లింగస్వామి, రాహుల్ మాట్లాడుతూ సామాజిక న్యాయం అంటే ఏమిటో ముందుగా శ్రీనివాస్‌రెడ్డి తెలుసుకోవాలని సూచించారు. అగ్రవర్ణాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లను ఆగమేఘాలతో లోక్‌సభ, రాజ్యసభలో బిల్లు పెట్టి రాష్ట్రపతితో ఆమోద ముద్ర వేయించిన బిజెపి, వర్గీకరణ విషయంలో మాత్రం సుప్రీంకోర్టు ద్వారా రాష్ట్రాలలో చేసుకోవాలని తీర్పు ఇప్పించడం బిజెపి రెండు కులాల మధ్య చిచ్చుపెట్టించడమేనని వారు ఆరోపించారు. బిజెపికి దమ్ముంటే వర్గీకరణ పార్లమెంట్ ద్వారా బిల్లు తెప్పించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మామిడి నారాయణ

## జాతీయ ఓటర్ల దినోత్సవం..

**జీడిమెట్ల, జనవరి 25, ప్రభాతవార్త**

జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని శనివారం నార్త్ సిటీ పాఠశాలలో విద్యార్థులకు విద్యార్థి దశలోనే ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాల వ్యవస్థాపకులు కోలా రవీందర్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు కనుక ఓటు యొక్క విలువను, దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కోలా వెంకటేష్ రమాదేవి పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సోదరీమణి మృతి

**అల్వాల్, జనవరి 25 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సోదరీమణి సకలమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో మరణించారు. అల్వాల్ సాయిబాబ కాలనీ టిఎస్ఆర్ గోల్డన్ లీఫ్ అపార్ట్‌మెంట్‌లో ఆమె నివాసం ఉంటున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్న ఆమె యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం రాత్రి 11 గంటలు సమయంలో సకలమ్మ మృతి చెందారు. పార్థివ దేహాన్ని మునీరాబాద్‌కు తరలించిన కుటుంబ సభ్యులు అక్కడే అంత్యక్రియలు పూర్తి చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

నిట్ నెం: 23/SE/SLPZ/GHMC/2024-25, తేది: 25.01.2025
పనిపేరు: GHMC, SLPZ, సర్కిల్-20లో లైటింగ్ మరియు వాటర్‌ఫాల్, ఫౌంటైన్‌లు, శిల్పాలు, వీధి ఫర్నీచర్ యొక్క అప్‌స్కేలింగ్ (1 ఐటమ్). అంచనా మొత్తం/ECV: (రూ.లక్షలలో): 150.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ, చివరి తేదీలు, సమయం : 27.01.2025 మ.1.00గం., 03.02.2025 మ.1.30గం. అధికారి పేరు చిరునామా మరియు సెల్ నెం: SE, SLPZ, GHMC. నెం. 7331186858.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, శేరిలింగంపల్లి జోన్, GHMC.
DIPR.NO. 9658-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 25.01.2025

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT. AT: HAYATHNAGAR.
O.S. No. 65 of 2025
Between:
Smt.Badiga Alivelu, & others ... Plaintiffs
And
1. The Tahsildar, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District.
2. All Concerned ... Defendants
To,
D2. All Concerned
Take notice that the above named plaintiff filed the above suit against you and another for Declaration declaring them as the legal Heirs of Deceased LATE. Badiga Venkatesh, S/o.Badiga Narsaiah, and the said Suit is Posted to 24-02-2025 for any Objections, if any person or persons have any Objections or any Claims they may appear before the above court on 24-02-2025 at 10-30 am. Either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on records.
//BY ORDER OF THE COURT//
VEDIRE VENUGOPAL REDDY, AP/1751/1995
S. RAJ KUMAR
Advocates. Ibrahimpatnam, R.R.District.
(Ph: 9849171491)

PUBLIC NOTICE
The General public are hereby informed that, my client Smt. Bayyapu Padmavathi W/o Rajashekar & D/o late D.Laxmana Murthy, R/o H.No.1-1-111-1/68, Sivapuri Colony, Kapra, ECIL Post, Hyderabad-500062, on 03-06-2023 while she was travelling from Chengicherla Plot to Chengicherla X Road on the way she lost her Original Registered Sale Deed document bearing No.2044/1988, Dated 19-03-1988, SRO, Uppal, which document pertaining to the Plot No.43, adm. 200 sq.yards in Sy.Nos. 8 & 9, situated at Chengicherla(V), Medipally (M), Medchal-Malkajgiri District. Inspite of her best efforts she could not traced out the said original document.
Hence the general public are hereby call upon that not to enter into any sale transaction in any manner with any person inrespect of the above said property and handover the said registered original sale deed document to the undersigned, and inspite of this publication also, if anybody is/may enter into any sale transaction inrespect of the said property, they are doing so on their own risks and consequences, for which my client shall not be held responsible and such transactions will not bind over on the person and property of my client.
SRB LAW CHAMBER
RAMESH KUMAR BODDU
ADVOCATE
Plot No.38, H.No.1-152/2, Vinayaka Nagar, Opp.Municipal Office, Medipally Village and Mandal,Medchal-Malkajgiri Dist.
Cell:8121183844.

PUBLIC NOTICE FOR LOSS OF ORIGINAL SALE DEEDS
Notice is hereby given to the Public that the original Sale Deeds [1]. No. Deed No.8711 of 1991, and [2] 8709 of 1991, dt 30-12-1991 SRO, Medchal, Plot bearing No.151, admeasuring 345.00 Sq. Yards, and Plot No. 152, admeasuring 375 Sq. Yards forming part of Sy. Nos. 76,77 and 83, in Dayanand Nagar Colony, Cheeriyal [V], Keesara [M], Medchal - Malkajgiri District, Telangana State and bounded by: NORTH:- 120' Wide Road; SOUTH:- Plot Nos' 147, 148 & 149; EAST:- Plot No. 150; WEST: Plot No. 153 having purchased under regd. Sale Deed No.8711 of 1991, and 8709 of 1991, Dated 3012-1991 at SRO Medchal, from Shri. Putta Pochaiah S/o P. Balaiah and others (The Owners), and Mr. M.A. GHANI (The Purchaser) has been lost has been lost/ misplaced. All persons are hereby informed not to deal or carry out any transaction with anyone on the basis of the said missing documents. If anyone has already carried out or being carried out kindly inform the undersigned in writing on the below mentioned address within 7 days from this present. Further the founder will get suitable cash reward.
(BY ORDER OF THE COURT)
Sd/-CHENNUPATI INDIRA MAHESHWARI MUDIRAJ, Advocates,
H.No.10-3-32/9/90, Opp: Bharath Petrol Pump, Tukaramgate Road, East Marredpally, Secunderabad - 500 026.
Phone: 8074554403/8499968238

## వేగవంతంగా ఆర్‌యుబి పనులు : ఎమ్మెల్యే అహ్మద్ బలాల



ఆర్ యు బి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

**మలక్ పేట,జనవరి 25, ప్రభాతవార్త :** వేగవంతంగా ఆర్ యు బి పనులను చేపట్టాలని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్ పేట పద్మా నగర్ వద్ద నిర్మిస్తున్న ఆర్ యు బి పనులను వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే బలాల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ ఎం ఐ ఎం అధ్యక్షుడు సైఫుద్దీన్ షఫీ, మలక్ పేట ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ అశోక్ కుమార్ లతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆపిల్ ఎవెన్యూ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**తుర్కయంజాల్ జనవరి 25 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆపిల్ ఎవెన్యూ కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి మరియు వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ నాయకులతో కలిసి పనులకు శ్రీకారం చేశారు. కాలనీలో ఇంటర్నల్ రోడ్స్ బీటీ రోడ్లుగా ఏర్పాటు చేయుటకు అలాగే ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుటకు సంబంధించిన పనులకు ప్రారంభించారు. కాలనీకి అవసరమైన అన్ని సమస్యలను త్వరలో తీరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,కాలనీ అధ్యక్షులు నాయిని చెన్నారెడ్డి, గౌరవ అధ్యక్షులు పున్న రమణ విశ్వమ్ , ఉపాధ్యక్షులు ఎం. వీరప్ప నాయక్ , టి. నర్సింగ్ రావు , కోశాధికారి దాసరి ఆంజనేయులు, పెద్దలు తూముకుంట సుధాకర్ రెడ్డి , తోటపల్లి ప్రభాకర్ రెడ్డి , వి, సంతోష్ గౌడ్, వెంకన్న , బుచ్చి రెడ్డి , శంకరాచారి , మహేందర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్ పాషా , రంగా కృష్ణ గౌడ్, దేప శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు నిధులు కేటాయించాలి



జలమండలి ఎండీకి వినతిప త్రం అందిస్తున్న కొప్పుల నర్సింహారెడ్డి

**హయత్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ శివారు ప్రాంతం మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ ప్రాంతంలోని అసంపూర్తి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను వెంటనే పూర్తిచేయడంతో పాటు అవసరమైన కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు నిధులు అందించాలని కోరుతూ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి శనివారం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డివిజన్‌లో సీఎస్ఆర్ కాలనీ నుంచి శివంహిల్స్ వరకు నత్తనడకన కొనసాగుతున్న డ్రైనేజీ ట్రంక్‌లైన్ పనులను వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్ లోని ఇతర కాలనీలతో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు 4 కోట్లు,వీకన్నగుట్ట,మన్సూరాబాద్ వీకర్‌సెక్షన్ కాలనీ, ఎల్ఐసీ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ కింద మరో 2కోట్లు మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు పారందసాయి,సియిరామ్‌గౌడ్ ఉన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : కార్పొరేటర్



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని పిల్లి గుడిసెల ప్రాంతంలో శానిటేషన్ సమస్యను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పేదలు నివసించే బస్తీలలో రోడ్లపై ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. చెత్తవల్ల రోగాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ప్రజలు కూడా రోడ్లపై చెత్తను వేయవద్దని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హరికిషన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నూతన భవనం ప్రారంభం



**తుర్కయంజాల్ జనవరి 25ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి ,వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ కలసి ప్రారంభించారు, ఎమ్మెల్యే మాట్లాడుతూ....భవిష్యత్తులో విద్యార్థులు చదువుకొని ఎంతో స్థాయికి ఎదగాలని వారు అన్నారు.స్కూలు విద్యార్థులకు ఎక్కువ కావడం వలన భవనం సరిపోవటం లేదని నూతనంగా స్కూల్ భవనం ప్రారంభించడం జరిగింది. విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్న నేను ముందుండి పరిష్కరిస్తానని వారు విద్యార్థులు మంచిగా చదువుకొని ఎంతో స్థాయికి ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొక్క రవీందర్ రెడ్డి, బొక్క శ్రీలతగౌతమ్ రెడ్డి, బొక్క వంశిధర్ రెడ్డి, మల్లెల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసి కాంగ్రెస్‌పై శాపనార్థాలు : మంత్రి పొన్నం ప్రభాకర్

**ఎల్.బి.నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ప్రజల సమస్యలను కాంగ్రెస్ పార్టీ పరిష్కరిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్కేపురం డివిజన్ లో సీనియర్ సిటిజన్స్ బిల్డింగ్స్ కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి సర్వే పూర్తి అయ్యిందని వారికి త్వరలోనే ఆయా పథకాలు అందజేస్తామని తెలిపారు. సకల జనుల కోసం ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. 10 సంవత్సరాల పాటు ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన వారు చాలా మాట్లాడుతున్నారని వారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేసిన పార్టీ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి శాపనార్థాలు పెట్టడమే ధ్యేయంగా విమర్శలు చేస్తున్నారన్నారు. సకలజనులు కొట్లాడితే తెచ్చుకున్న తెలంగాణలో అందరూ బాగుండాలనే ధ్యేయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో రూపు 10 కోట్ల ప్రత్యేక నిధులతో



అభివృద్ధి పనుల శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, ఆర్కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ పున్న నిర్మలాగణేష్‌నేత, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్‌నేత, మార్కెట్ డైరెక్టర్ బండి మధు, వెంకటేష్‌గుప్తా, ఎస్‌కె.మహమ్మద్, సురేష్, రమేష్‌నేత, పగిళ్ల భూపాల్‌రెడ్డి, నానవాల జ్ఞానేశ్వర్‌యాదవ్, శేఖర్ ముదిరాజ్, పెద్దవూర సైదులు, పగడాల ఎల్లన్న, లింగ స్వామిగౌడ్, మహేందర్, రాజు నాయక్,ఇమ్రాన్, ఎల్లన్న, శ్రీకాంత్, ప్రేమ్‌నాయక్, నాగేష్ ,సంతోష్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

**హయత్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** ఓటు వజ్రాయుధమని... మనల్ని పాలించే సమర్థుడైన నాయకుడిని ఓటుద్వారానే ఎన్నుకుంటామని అర్హులైన ప్రతిఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య అన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు అవగాహన సదస్సు, ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిచడంతో పాటు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 18 సంవత్సరాల వయసు నిండిన వారంతా ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, దేశ భవిష్యత్తు ఓటర్ల భాగస్వామ్యం మీదనే ఆధారపడి ఉందన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరు నిజాయితీగా వ్యవహరించి ఓటువేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.సురేష్‌బాబు, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుజాత, హయత్‌నగర్ తహసీల్దార్ జానకి, డీటీ నరేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



ఓటరు అవగాహన ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

**క్రీడాపోటీలు...**

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో విద్యార్థులకు క్రికెట్ పోటీలను నిర్వహించారు. విద్యార్థులను ఎనిమిది జట్లుగా విభజించి పోటీని నిర్వహించామని, గెలుపొందిన వారికి మెడెల్స్ అందించనున్నటు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.అనిత తెలిపారు. ప్రిన్సిపల్ సురేష్‌బాబు మాట్లాడుతూ... విద్యార్థులకు చదువుతో పాటు వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యం పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

# రైతుల సంక్షేమానికి కృషి : చేగురి వెంకటరమణ

**మలక్ పేట ,జనవరి 25, ప్రభాతవార్త:** రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమాన్ని కృషి చేస్తామని తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడు చేగురి వెంకటరమణ పేర్కొన్నారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ అగ్రి ట్రేడర్స్ అధ్యక్షుడిగా నియమితులై సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మలక్ పేట మహబూబ్ మాన్షన్ మార్కెట్లో జరిగిన కార్యక్రమంలో చేగురి వెంకట రమణ ను ఎస్ జి ఎస్ దామోదర్ గ్రేడ్1 సెక్రటరీ చిలుక నరసింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, తెలంగాణ మిర్చి అసోసియేషన్ అధ్యక్షుడు వంజరి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి, సాయి కృప ట్రేడింగ్ నిర్వాహకులు గంగా బాలాజీ తదితరులు పుష్ప గుచ్చలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛన అందజేసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేగురి వెంకటరమణ మాట్లాడుతూ రైతులకు మెరుగైన గిట్టుబాటు ధరను అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మాదారం కృష్ణ, దుగ్గు జగదీష్, వ్యాపారస్తులు కట్ట మల్లేశం, చిగుమళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు .



చేగురి వెంకటరమణను సన్మానిస్తున్న చేకోలేకర్ శ్రీనివాస్, వంజరి వినోద్ కుమార్, గంగ బాలాజీ తదితరులు

# భవన్స్ కళాశాలలో సైబర్ క్రైమ్ మోసాలపై అవగాహన సదస్సు

**నేరేడ్‌మెట్, జనవరి 25 ప్రభాతవార్త :** సైబర్ క్రైమ్ మోసాలకు గురికాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సీఐ మారుతి ప్రసాద్ అన్నారు. శనివారం వివేకానంద కాలేజ్ ఆఫ్ సైన్స్ హ్యుమానిటీస్ అండ్ కామర్స్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్స్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ డిజిటల్ డిఫెన్స్ అని అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మారుతి ప్రసాద్ మాట్లాడుతూసైబర్ బెదిరింపులకు వ్యతిరేకంగా స్థానిక కమ్యూనిటీకి సాధికారత కల్పించడం ద్వారా సైబర్ నేరాల ముప్పుపై విద్యార్థులకు మరియు స్థానిక సమాజానికి అవగాహన అవసరమన్నారు.డిజిటల్ యుగంలో అప్రమత్తత యొక్క అవసరాన్ని విద్యార్థులకు చెప్పారు. ఫిషింగ్, హ్యాకింగ్ ఆన్‌లైన్ వేధింపులతో సహా వివిధ రకాల సైబర్ నేరాలను విద్యార్థులకు వివరించారు. అలాంటి నేరాలను ఎలా నిరోధించాలో మరియు నివేదించాలో విలువైన సూచనలను అందించారు. విద్యార్థులు మరియు సమాజంలో డిజిటల్ అక్షరాస్యత మరియు ఆన్‌లైన్ భద్రతను ప్రోత్సహించడానికి కళాశాల ప్రయత్నాలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. నేటి డిజిటల్ ప్రపంచంలో, సైబర్ నేరాలు పెరుగుతున్న ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రమాదాల గురించి మనకు మరియు మన సంఘాలకు అవగాహన కల్పించడం మరియు సైబర్ నేరాలను నిరోధించడానికి మరియు నివేదించడానికి చర్యలు తీసుకోవడం చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న సిఐ మారుతి ప్రసాద్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు

# నిత్యం ప్రజల్లో ఉంటూ వారి మన్ననలను పొందాలి : సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** ప్రజా సేవ చేయడానికి పదవులు ముఖ్యం కాదని నిత్యం ప్రజల్లో ఉంటే వారే గుర్తిస్తారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన పాలకవర్గం పదవీ కాలం పూర్తి అవుతున్న నేపథ్యంలో శనివారం జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని కార్పొరేషన్ నూతన భవనంలో సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సబితా ఇంద్రారెడ్డి మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన అందరు కార్పొరేటర్లను కార్పొరేషన్ తరపున శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తూ మన్ననలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్, మేనేజర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, ఆర్ఓ చంద్రశేఖర్‌రెడ్డి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రశాంతంగా చిట్టచివరి కౌన్సిల్ సమావేశం**

అంతకు ముందు కొత్త కార్పొరేషన్ భవనంలో కౌన్సిల్ చిట్ట చివరి కౌన్సిల్ సమావేశం జరిగింది. మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ అధ్యక్షతన కమీషనర్ జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో సమావేశం ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రవేశపెట్టిన తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, చల్లా కవితా బాల్‌రెడ్డిలతో పాటు పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.



సన్మాన కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డితో ఐదేళ్ళ పదవీ కాలం పూర్తి చేసుకున్న మీర్‌పేట్ మేయర్, డిప్యూటీ మేయర్, బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ కార్పొరేటర్లు

## మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి

**: మల్‌రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్యే**

**హయత్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి తటి అన్నారం, పసుమాముల, కుంట్లూర్, పెద్దఅంబర్‌పేట గ్రామాల్లోని ఆయా వార్డులలో సుమారు 50 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆయన ఛైర్‌పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, వైస్‌ఛైర్‌పర్సన్ చామసంపూర్ణ విజయశేఖర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా తట్టిఅన్నారంలోని వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత టీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీని మురికి కూపంగా మర్చిందన్నారు. మున్సిపాలిటీ ల అభివృద్ధిలో నిర్లక్ష్యం చూపిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాది కాలంలో దాదాపు 100 కోట్ల నిధులతో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను పూర్తిచేశామని వివరించారు. పాలకవర్గ సభ్యులు సమస్యల ప్రాతిపాదికన నిధులను కేటాయిస్తూ ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవడం శుభపరిణామమన్నారు. పాలకవర్గం పదవీ కాలం పూర్తయినా ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్ర మంలో కమిషనర్ రవీందర్‌రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.



కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## బిజెపిలో కష్టపడిన వాళ్లకే చైర్మన్ పదవి : నరసింహా రెడ్డి



**తుర్కయంజాల్ జనవరి 25 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన... ఎలిమినేటి నరసింహ రెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బొక్క నరసింహ రెడ్డి విచ్చేసి వారు శనివారం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుంది, పార్టీ ఎదుగుదల కోసం కృషి చేసి, సమస్యలపై పోరాటం చేసి రాబోయే రోజుల్లో చైర్మన్ పదవిని కైవసం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోరెడ్డి అర్జున్ రెడ్డి , పోరెడ్డి నరసింహారెడ్డి , కొత్తరాంరెడ్డి , బజ్జిగల రమేష్ , కందాల బల్దేవ్ రెడ్డి, కొంద్రు పురుషోత్తం, పలుస శ్రవణ్ గౌడ్, అర్జున్ గౌడ్, బండారి రణధీర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతో పాటు ఆధ్యాత్మిక చింతన అవశ్యంన



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డి

**సైదాబాద్, జనవరి 25 ప్రభాతవార్త:** లోక కళ్యాణార్థం శాంతి భారతి పురస్కార గ్రహీత, దుర్గాదేవి ఉపాసకులు మురుకుంట్ల రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్‌లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న శ్రీ సర్వసౌభాగ్య దేవి త్రయ గీతా జ్ఞాన యజ్ఞంలో భాగంగా రెండవ రోజు శనివారం ఉదయం యాగశాల ప్రవేశం, శ్రీ మహాగణాధిపతి పూజ, మండపాధిష్టిత దేవతా ప్రాతకాల పూజాదులు, శ్రీ ధనలక్ష్మిదేవి అమ్మ వారికి విశేషాభిషేకము, సాయంత్రం శ్రీ లక్ష్మినృసింహ స్వామి కళ్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన తిరుపతి వ్యాసాశ్రమం వేర్పేడు స్వామిజీ అసంగా నంద గిరి స్వామి, చంపాపేట కార్పొరేటర్ వంగ మధుసూధన్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవచింతనతో పాటు ఆధ్యాత్మిక చింతన అవశ్యమని అన్నారు. కర్మన్‌ఘాట్‌లో ఈ యజ్ఞం జరుగడం ఈ ప్రాంత వాసుల పుణ్య ఫలమని అన్నారు. వీరబొమ్ము ధనుంజయ, వీరబొమ్ము శ్రీశైలం, వీరబొమ్ము పూర్ణచందర్‌లు శనివారం అన్నదానం నిర్వహించినట్లు నిర్వాహకులు సూరిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మురుకుంట్ల రాజేశ్వర శర్మ, సూరిశెట్టి సత్యవేణి శ్రీనివాస్ గుప్తా, సూరిశెట్టి సురేష్ గుప్తా, సూరిశెట్టి స్వాతి శశిధర్ గుప్తా, జూలూరు శ్రీనివాస్ గుప్తా, నరేందర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## 84 సార్లు రక్తదానం చేసి ప్రశంసాపత్రాన్ని అందుకున్న లయన్ ప్రభాకర్

**కుషాయిగూడ, జనవరి 25, ప్రభాతవార్త:** జీవితకాలం రక్తదానం చేస్తూనే ఉంటానని సాకేత్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ ఈడు నూతల ప్రభాకర్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని సాకేత్ కాలనీ అధ్యక్షులుగా సేవలందిస్తూ లైన్స్ క్లబ్ లో అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న లయన్ ప్రభాకర్ ఇప్పటివరకు 84 సార్లు రక్తదానం చేసిన సందర్భంగా బ్లడ్ బ్యాంకు వారు లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆయనకు ప్రశంసా పత్రాన్ని అందించారు. తనతో పాటు తన కుమారుడు కుటుంబ సభ్యులు సైతం శనివారం రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానమూలంగా అనేకమంది పురాణాలు నిలబెట్టిన వాళ్ళం అవుతామన్నారు. రక్తదానం మహాదానమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం వల్ల కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది అన్నారు. ప్రతి 90 రోజులకు ఒకసారి రక్తదానం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏవీఎస్ అభిరామ్ తో పాటు ఇతరులు రక్తదానం చేశారు.

## స్పర్శతోనే అక్షరాలను ఔపోసన బ్రెయిలీ : చింతల



లూయి బ్రెయిలీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అరుణాసురేందర్ యాదవ్

**ఎల్.బి.నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** స్పర్శతోనే అక్షరాలను ఔపోసన పట్టించి రాతకే కొత్త రాతను లెక్కించిన మేధావి లూయి బ్రెయిలీ అని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణాసురేందర్ యాదవ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని బ్లైండ్స్ కాలనీలో శనివారం అందుల లిపి నిర్మాత లుయి బ్రెయిల్ 216వ జయంతి కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అక్షరం జీవితానికి దారి చూపుతుందని, లక్ష్యసాధనకు బీజం వేస్తుందని, చదువులేని జీవితాన్ని సారం లేని నేలతో పోల్చుతున్న వేళ, అక్షరాలను చూడలేని అందులకు బ్రెయిలీ మార్గదర్శకులుగా నిలిచారని అన్నారు. అంధులకు కొత్త లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగు నింపారన్నారు. వేలి స్పర్శతోనే విజ్ఞానాన్ని ముందుంచగల బాటను ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ వేశారన్నారు. ఈ సందర్భంగా డిసబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేకేఎస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సుధాకర్, ఫ్రెండ్లీ ఎన్విరాన్మెంట్ డిసేబుల్ ఛైర్మెన్ గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ నేతకు పొన్నం పరామర్శ**

**సరూర్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డిని శనివారం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పరామర్శించారు. మహేశ్వరం నియోజకవర్గ పర్యటనకు వచ్చిన ఆయన బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో ఉంటున్న రాఘవేందర్‌రెడ్డి నివాసానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కెఎల్ఆర్, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తదితరులతో వచ్చి పరామర్శించారు.

## చైతన్యభారతి స్కూల్‌లో ఘనంగా ఫుడ్‌పెస్టివల్



చైతన్యభారతిలో జరిగిన ఫుడ్‌పెస్టివల్‌లో పాల్గొన్న కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి తదతరులు

**ఉప్పల్, జనవరి 25 ప్రభాతవార్త :** ఉప్పల్ గణేష్‌నగర్‌లోని చైతన్యభారతి స్కూల్‌లో శనివారం ఫుడ్‌పెస్టివల్ కార్యక్రమం ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఫుడ్ పెస్టివల్‌లో చిన్నారులు తెచ్చిన వంటలు వారిలోని ఆప్యాయతను గుర్తు చేస్తున్నాయని తెలిపారు. కేవలం మార్కులే కాకుండా విద్యార్థులకు అన్ని రంగాల్లో శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా స్కూల్‌లో చిన్నారులు ఏర్పాటు చేసిన ఫుడ్ పెస్టివల్ విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వి.వెంకన్నగౌడ్, సత్తార్, ప్రణయ్‌యాదవ్, రాఘువేంద్రగుప్త, హనుమంతు, బజారు నవీన్, అమర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో సిసి రోడ్డు పనులు : బన్నాల గీత



శ్రీనగర్‌కాలనీలో రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, జనవరి 25 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ శ్రీనగర్ కాలనీలో రూ.63లక్షల వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పనుల విషయంలో నాణ్యత పాటించాలని, ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అన్ని కాలనీలలో సిసి రోడ్లు వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ వినీల్‌గౌడ్, ఎఇ వినీత్‌రావు, బిఆర్ఎస్ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కె.జగన్, రామంజనేయులు, నోబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గీతా పనివారాల క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎల్.బి.నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** తెలంగాణ గీతాపనివారల సంఘం రాష్ట్ర కమిటీ రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం నాగోల్‌లోని సిపిఐ ప్రజాసంఘాల కార్యాలయం ఎస్.ఏ.డాంగే భావన్లో ఉడతల మల్లేష్‌గౌడ్ అధ్యకతన జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర చేతువృత్తి సంఘాల నాయకుడు బొడ్డుపల్లి కృష్ణ హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ సమాజంలోని అనగారిన వర్గలైన చేతి వృతిదారులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వృత్తి దారులకు జనాభా ప్రతి పాదికన నిధులు కేటాంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జీవోలు సక్రమంగా అమలు కాకపోవడంతో చేతి వృత్తిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన అర్థవంతగా ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వృతీ సంఘాల జిల్లా బాద్యులు బాతరాజు నర్సింహ, కే.రవి, ఈ.పద్మ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తలెత్తకుండా చర్యలు : పవన్



కాలనీవాసులతో మాట్లాడుతున్న పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** కాలనీలో తరచూ డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అధికారులను కోరారు. కొత్తపేట డివిజన్ గోకుల్‌నగర్ కాలనీలో డ్రైనేజ్ లైన్ పాడైపోవడం వల్ల కాలనీ ప్రజలకు ఇబ్బందికరంగా మారుతుందనే సమాచారంతో శనివారం జలమండలి ఏఈ స్రవంతి రెడ్డితో కలిసి డ్రైనేజ్ సమస్యలను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకుల్‌నగర్‌లో ఉన్న డ్రైనేజ్ లైన్ సమస్యకు పరిష్కారంగా డ్రైనేజ్ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. భూమిలో ఉన్న పాత డ్రైనేజీ లైన్ పక్కన భవనాల నిర్మాణాలతో డ్రైనేజ్ లైన్ వేయడం ఇబ్బందిగా మారిందన్నారు. కాలనీవాసుల సహకారంతో నూతన డ్రైనేజీ నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్‌యాదవ్, లావణ్య, విజయలక్ష్మి, తోట మహేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**బడంగ్‌పేట్ కార్పొరేషన్ డివిజన్లలో అభివృద్ధి పనులు ప్రారంభం**

**సరూర్‌నగర్, జనవరి 25 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్లలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక మేయర్ కార్పొరేషన్‌లోని 20, 4, 14, 15, 19, 31 డివిజన్లలో సుడిగాలి పర్యటనలు చేసి సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజీ నిర్మాణపు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, జెనిగె భారమ్మ కొమురయ్య యాదవ్, రామోజీ అమిత శ్రీశైలంచారిలతో పాటు వెంకటాపూర్ మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, నాదర్‌గుల్ మాజీ సర్పంచ్ రామోజీ శ్రీశైలంచారి, నాయకులు ఎ ర్ర జైహింద్‌కుమార్, జెనిగె శ్రీనివాస్ యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తితో రాణించాలి : పరమేశ్వర్‌రెడ్డి

**రామంతాపూర్, జనవరి 25 ప్రభాతవార్త :** యువత క్రీడా స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం శనివారం రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఎం.డి.రఫీక్ ఆధ్వర్యంలో ఎంపిఆర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎం.పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని, క్రీడా స్ఫూర్తితో యువకులు పోటీలలో పాల్గొనాలని కోరారు. క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి తగు సహాకారం అందిస్తున్నామని తెలిపారు. విజేతలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి ఎం.డి.తౌఫిక్, మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డి, సుర్వి మురళీగౌడ్, జిమ్ సందీప్, అకారపు అరుణ్ పటేల్, నామ్ రాజిరెడి , వల్లపు శ్రీకాంత్ యాదవ్, బుక్కా సురేష్, నాగమల్లయ్య, గరిక సుధాకర్, జలీల్ పాషా, పసుల లుకాస్, పూస సత్తయ్య, ఉదయ్ భాస్కర్, ఆది నారాయణగౌడ్, షకీల్, వజీర్, అశోక్, సంధ్యారాణి, గాయత్రి, సందీప్, భాస్కర్, సతీష్, శాగ శ్రీధర్, నయిమ్, సూరి, మధు, శ్రీనివాస్‌గౌడ్, నరిసంహ, మతిన్, పబ్బు గణేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.